నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం ఫిబ్రవరి 7, 2025



వైద్య కళాశాలలో మెరుగైన వసతులు

జిల్లా కలెక్టర్ సత్యశారద

నవతెలంగాణ-నర్సంపేట

ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. గురువారం ప్రభుత్వ వైద్య కళాశాలను, ఆసుపత్రిని సందర్శించారు. తరగతి గదులను, హాస్టల్ పర్యటించి వైద్య విద్యార్థులతో మాట్లాడి వసతులను అడిగి తెల్సుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది సంబంధ అంశాలు తన దృష్టికొచ్చాయని మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి సిబ్బంది ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేసి రోగులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. అంతకు ముందు జిల్లా ఆసుపత్రిలోని డయాలిసిస్ సెంటర్‌ను సందర్శించి రిజిస్టర్ పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలోనే ప్రభుత్వ ఆసుపత్రిని వైద్య కళాశాల నియంత్రణలోకి తేవడానికి తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారని ఇందుకు సంబంధించి విషయాలపై వైద్య సేవలు, కళాశాలలో పూర్తిస్థాయిలో ఏర్పట్లపై సమీక్షిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీ.మోహన్‌దాస్, సూపరిండెంట్ డాక్టర్ టీ.కిషన్, ప్రొఫెసర్ రమేష్, తహసిల్దార్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



నేరాల అదుపులో విద్యార్థుల పాత్ర కీలకం

ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో విద్యార్థులకు ఐపీఎస్ మానస్ అవగాహన

నవతెలంగాణ-వరంగల్

నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని ఐపీఎస్ మానస్ భట్ అన్నారు. గురువారం ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందసర్భంగా ఐపీఎస్ మానవ్ మాట్లాడుతూ విద్యార్థులు ఈవ్ టీజింగ్, టీ-సేఫ్ అప్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్‌బుక్, ఇన్‌స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు, వివరాలును గుర్తుతెలియని వ్యక్తులతో పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. తెలియని నెంబర్స్ నుండి మహిళలకు ఎవరి నుండైన ఇబ్బందలకు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీం వారికి సమాచారం ఇవ్వాలని చెప్పారు. షీ టీమ్ మొబైల్ నంబర్స్ సీపీ వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 871268 5142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270కి ఫిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపల్ సునీత, షీ టీమ్ నుండి కే సుజాత, కంచి విద్యాసాగర్ పాల్గొన్నారు.

దమ్మున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-వర్ధన్నపేట

ఎన్ని ఆటుపోట్లు ఎదురైనప్పటికీ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా దశాబ్దాల కళను సాకారం చేసిన దమ్మున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణవరద రాజేశ్వరరావు అన్నారు. గురువారం వర్ధన్నపేట పట్టణంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఎర్రబెల్లి వరద రాజేశ్వరరావు మాట్లాడారు.దశాబ్దాల కలను సహకారం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే అని ఆనందం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బడుగు బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందన్నారు. మింగుడు పడని పార్టీల మాటలు ప్రజలు ఎన్నడూ నమ్మొద్దన్నారు. గత పదేండ్ల కాలంలో బీఆర్‌ఎస్ ఎలాంటి అభివద్ధి చేయకపోవడంతో పాటు వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం చేసిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ ఎస్టీలకు బీసీలకు న్యాయం చేస్తున్నారన్నారు.

కొన్ని పార్టీలు తమ ఉనికి పోతుందనే ఆలోచనతో ఇన్నేళ్ల కాలంలో వారు చేయలేని పనులను కాంగ్రెస్ పార్టీ చేస్తుండడంతో ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించి ఎన్నికల్లో పోటీ చేయిస్తామని అసెంబ్లీ సాక్షిగా బల్లగుద్ది చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆయనకు ఎదురు నిలబడే సత్తా ప్రతిపక్షాలకు లేదన్నారు. అసత్యాల ప్రచారం చేస్తున్న ఇతర పార్టీ నేతలు ఆ పార్టీ అధినేతలు బీసీల పట్ల వారి చిత్తశుద్ధిని నిరూపించుకొని బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి స్థానిక సంస్థలు ఎన్నికల్లో నిలబెట్టి చూపెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సుధీర్ పార్టీ, నాయకులు ఎండి అఫ్సర్ అన్వర్ ఎల్లగౌడ్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు

నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందజేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి



రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలను అందజేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, చింతనెక్కొండ మాజీ ఎంపీటీసీ కుడికాల శ్రీధర్ డిమాండ్ చేశారు. మండలంలోని చింతనెక్కొండలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఏడాదిదాటిన ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. రైతు భరోసా,ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు తదితర పథకాలను అమలు చేయడంలో వేగవంతం చేయాలని కోరారు. రుణమాఫీ కాని రైతులను గుర్తించి న్యాయం చేయాలని అన్నారు. ఆయనతో పాటు స్థానిక నాయకులు బత్తిని దేవేందర్, పిల్లల రాములు, గురుబ్రహ్మాచారి, రాజారాం తదితరులు ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-రాయపర్తి



మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన గుబా వెంకటేష్ ఇటీవల ఆర్థిక ఇబ్బందులకు గురై ఆత్మహత్య చేసుకున్నాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. బాల్యం నుండి కలిసిమెలిసి తిరిగిన మిత్రుడు అకాల మరణం చెందడం బాధాకరమని బాల్య స్నేహితుడి కుటుంబానికి లక్ష్మీ గణపతి యూత్ సభ్యులు అండగా నిలిచి గురువారం వెంకటేష్ కుటుంబాన్ని పరామర్శించి రూ.17వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నలమాస సారయ్య, చీకటి కరుణాకర్, గుబా అశోక్, గుబా సంపత్, దికొండ సంపత్, బొమ్మెర అశోక్, చిత్తలూరు కుమారస్వామి, గుబా రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్

నవతెలంగాణ-వరంగల్



ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టాస్క్ ఫోర్స్ ఏసీపీ ఎ.మధు సూదన్ రౌడీషీటర్లకు హెచ్చరికలు జారీ చేశారు. గురువారం మట్టెవాడ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉన్న రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రౌడీషీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించేవారిపై గట్టినిఘా ఉంటుందన్నారు. సత్ప్రవర్తన కలిగినవారిపై రౌడీషీట్లను తొలగించడానికి ఉన్నతాధికారులకు నివేదిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్స్ ఎస్ రాజు, కె.శ్రీధర్, ఎం.రంజిత్ కుమార్, జి బాబులాల్, ఎల్. పవన్ కుమార్ పాల్గొన్నారు.

12 నుండి మినీ మేడారం



- రూ.5.33 కోట్లతో పనులు, ఏర్పాట్లు పూర్తి
- 100 ఆర్టీసీ బస్సులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ములుగు జిల్లా మేడారంలోని సమ్మక్క-సారలమ్మ మినీ మేడారం జాతర ఈ నెల 12వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరుగనుంది. ఈ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం రూ.5.33 కోట్లతో పనులు చేపట్టి పూర్తి చేశారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పలుమార్లు అన్ని ప్రభుత్వ శాఖలతో సన్నాహక సమావేశాలు నిర్వహించి మినీ మేడారం జాతరను విజయవంతం చేయడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. పది ప్రభుత్వ శాఖలు ఇప్పటికే పంపిన ప్రతిపాదనల మేరకు పనులను పూర్తి చేశాయి. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో వుండడంతో ప్రజాప్రతినిధులు జాతరకు వచ్చే అవకాశాలు తగ్గాయి. దీంతో బడ్జెట్ సైతం తగ్గించారు. మినీ మేడారం జాతరలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2.59కోట్లతో పలు పనులను చేపట్టి పూర్తి చేశారు. నీటిపారుదల శాఖ రూ.12.90లక్షలు, పంచాయతీరాజ్ రూ.18.83లక్షలు, మిషన్ భగీరథ రూ.24.70లక్షలు, ప్రజాసంబంధాల శాఖ రూ.4.50 లక్షలు, ఎన్పీడీసీఎల్ రూ.42 లక్షలు, డిపిఓ రూ.81.52 లక్షలు, మత్స్యశాఖ రూ.5 లక్షలు, అటవీ శాఖ రూ.80 లక్షలతో ప్రతిపాదనలు సమర్పించారు. ఈ పనులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడంతో పనులను ఈ నెల 3వ తేదీనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు జాతర పనులను స్వయంగా కలెక్టర్ సందర్శించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను అప్రమత్తం చేశారు.

100 ఆర్టీసి బస్సులు



మినీ మేడారం జాతరకు ఆర్టీసి సంస్థ 100 బస్సులను నడుపనున్నట్లు వరంగల్ ఆర్టీసి రీజియన్ మేనేజర్ విజయభాను ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 400 ట్రిప్పులు నడపడానికి ఆర్టీసి యంత్రాంగం సమాయత్తమైంది. ఈ నెల 9వ తేదీ నుండి 16వ తేదీ వరకు ఆర్టీసి బస్సులు ప్రజల సౌకర్యార్థం నడుపనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 6గంటల నుండి సర్వీసులు ప్రారంభమవుతాయని తెలిపారు. మేడారం, ఐలాపూర్ వయా ఊరట్టం, కొండాయి మీదుగా బస్సులను నడుపనున్నట్లు చెప్పారు.

జర్నలిస్టులందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ చేయించాలి

టీయుడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్

నవతెలంగాణ-కాశిబుగ్గ



టియుడబ్ల్యూజే (143)లో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి యూనియన్ నుండి హెల్త్ ఇన్సూరెన్స్ చేసి అండగా ఉంటామని టియుడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్ అన్నారు. గురువారం వరంగల్‌లోని తూర్పు జర్నలిస్టు పరపతి సంఘం భవనంలో టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కోరుకొప్పుల నరేందర్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం సమావేశానికి బిఆర్ లెనిన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో డెస్క్ జర్నలిస్టులను గుర్తించి అల్లం నారాయణ అక్రిడిటేషన్లు ఇప్పిస్తే ప్రస్తుత ప్రభుత్వం కోత పెట్టేందుకు సిద్ధమైందని, అదే జరిగితే పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. పదేండ్లుగా రాష్ట్రంలోని జర్నలిస్టులను అల్లం నారాయణ నేతృత్వంలోని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం కడుపులో పెట్టుకుని చూసుకుందని, కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ఆర్థిక సహాయం అందించి జర్నలిస్టులకు మనోధైర్యాన్ని నింపిందని గుర్తు చేశారు. యూనియన్ బలోపేతం అయితే ప్రెస్‌క్లబ్‌లను సునాయానంగా గెలుచుకోవచ్చునన్నారు. మీడియా అకాడమీ కనీసం జర్నలిస్టులందరికీ నూతన అక్రిడేషన్లు ఇప్పించలేకపోయారని, ఇంటి స్థలాలపై జర్నలిస్టులకు భరోసా ఇవ్వలేని పరిస్థితిలో పోటీ యూనియన్ ఉందని ఆరోపించారు. గుర్తింపు ఉన్న సంస్థల్లో పనిచేసే వారికే యూనియన్ సభ్యత్వాలు ఇవ్వాలన్నారు. ఇప్పటి నుండి యూనియన్ జిల్లా కమిటీలు నిర్మాణాత్మకంగా పనిచేస్తూ సభ్యుల అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. ప్రెస్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు తుమ్మ శ్రీధర్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల వెంకటేశ్వర్లుతో పాటు ఇతరులపై పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన పిటిషన్‌ను ప్రెస్‌క్లబ్ కమిటీ వెనిక్కి తీసుకుని వారి సభ్యత్వాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.సమావేశంలో పలు తీర్మానాలను ప్రవేశపెట్టగా కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాంకిడి శ్రీనివాస్, కోశాధికారి రాపల్లి ఉపేందర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు మిట్ట నవనీత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నీలం శివ, కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తౌటి కామేష్, కంది భరత్, కమటం వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్ట్ బండి రవి టెంజు ఉపాధ్యక్షుడు పిండం విజయ్, అమీర్,విద్యాసాగర్, వేణు, జాయింట్ సెక్రెటరీ కిరణ్, ప్రభాకర్, అనిల్, రమేష్, సనత్, ప్రదీప్, ఈసీలు, చందు, సంతోష్, కృష్ణ, యుగేందర్, నరేందర్, రాజు, రాజేష్ పాల్గొన్నారు.

317జీవో ఉపాధ్యాయుల

జాయినింగ్ రిపోర్టుపై సందిగ్ధత..!

రిలీవై వచ్చినా జాయినింగ్ విషయంలో స్పష్టత లేని వైనం !

జాయిన్ రోజును అర్హత సెలవుగా పరిగణించాలన్న విద్యాశాఖ అధికారి

విద్యాశాఖలో జాయినింగ్ రిపోర్ట్ చేసినా పట్టించుకోని డీఈఓ

నవతెలంగాణ-వరంగల్



317జీవో ప్రకారం ఉపాధ్యాయులు ఇతర జిల్లాల నుంచి వరంగల్‌కు, వరంగల్ నుంచి ఇతర జిల్లాలకు పరస్పర బదిలీ కావాల్సి ఉంది. కానీ జనవరి 21న వేరే జిల్లాల నుండి బదిలీపై వరంగల్ జిల్లాకు వచ్చిన ఉపాధ్యాయులు ఇక్కడ అలాట్‌మెంట్ కావాల్సి ఉంది. ఇక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయులు ఇతర జిల్లాలకు వెళ్లాల్సి ఉంది. కానీ వరంగల్ జిల్లా చెందిన ఉపాధ్యాయులు 21వ తేదీన రిలీవ్ కాలేదు. దీంతో ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు డీఈవో కార్యాలయంలో రిపోర్టు చేశారు. అయితే జనవరి 23న మానిటరీ బెనిఫిట్ తీసుకోవాలని, 22వ తేదీన అర్హత కలిగిన సెలవు పెట్టుకోవాలని డీఈవో సూచించడంపై కొత్తగా వరంగల్ వచ్చిన ఉపాధ్యాయుల్లో ఉత్కంఠ నెలకొంది. కానీ పక్కజిల్లా హన్మకొండలో మాత్రం ఇతర జిల్లాల నుంచి వచ్చిన వారికి ఆ రోజు నుంచే ఆన్‌డ్యూటీగా పరిగణించారు. కానీ వరంగల్ జిల్లాలో మాత్రం 22వ తేదీన అర్హత గల సెలవు పెట్టుకోవాలని, 23వ తేదీన మానిటరీ బెనిఫిట్ వర్తిస్తాయని డీఈవో ఉపాధ్యాయులకు సూచించినట్టు సమాచారం. దీంతో ఉపాధ్యాయులు జాయినింగ్ రిపోర్ట్ అధికారికంగా అందజేసినప్పటికీ తామెదుకు 22న అర్హత కలిగిన సెలవును పెట్టుకోవాలో అర్థంకాక, ప్రశ్నించలేక సందిగ్ధంలో పడిపోయారు. ఏదేమైనప్పటికీ 317జీవో ప్రకారం వచ్చిన ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖాధి కార్యాలయంలో జాయినింగ్ రిపోర్ట్‌ను అందజేసినందున కనీసం 22న ఆన్‌డ్యూటీగానైనా పరిగణించాలని, అర్హత సెలవును పెట్టుకోవడం సమంజసం కాదని సదరు ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నట్టు తెలుస్తోంది. ఏది ఏమైనాప్పటికీ నిజానిజాలను పరిగణలోకి తీసుకొని ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే..!

డయాగ్నస్టిక్ సెంటర్‌లు ప్రజలను సేవా భావంతో చూడాలి

నవతెలంగాణ-వర్ధన్నపేట



పలు సంస్థలు డయాగ్నస్టిక్ సెంటర్లు ప్రజలకు సేవలు అందించే దిశగా పేరు తెచ్చుకోవాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్‌రావు అన్నారు. పట్టణంలోని 10ఏళ్లు పూర్తి చేసుకున్న కృష్ణ డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్వర్ణరాజేశ్వర్‌రావు హాజరై కేక్ కట్ చేసి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యసమస్యలకు పట్టణాలకు వెళ్లకుండా గ్రామాల ప్రజలకు డయాగ్నస్టిక్ సెంటర్ ద్వారా తక్కువ ఖర్చుతో పరీక్షలు నిర్వహించాలని ప్రజలను సేవాభావంతో వారికి సేవలు అందించి మన్ననలు పొందాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిర్వాహకులు స్థానికులు పలువురు పాల్గొన్నారు



న్యాయవాదిపై పోలీసుల దాడికి ఖండన

నవతెలంగాణ-నర్సంపేట

న్యాయవాది గంధం శివపై దాడి చేసిన పోలీసులను విధులను తొలగించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్టపాక రవి డిమాండ్ చేశారు. గురువారం దాడిని ఖండిస్తూ న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. న్యాయవాదిపై అకారణంగా పోలీసులు కొట్టడం చట్ట విరుద్ధమన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి సిలువేరు కిరణ్ కుమార్, ఏజీపీ కొడిదల సంజయ్ కుమార్, సీనియర్ న్యాయవాది తండ సారంగపాణి, తొగరు చెన్నారెడ్డి, దొంతి సాంబయ్య, మోటూరి రవి, ఠాకూర్ సునిత, అంబటి రాజ్‌కుమార్, జన్ను మహేందర్, కంసాని అశోక్, నాగుల రమేష్, కందికట్ల వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

కులగణనను కాల్చివేయాలి

నవతెలంగాణ-నర్సంపేట

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుగణన తప్పుడు తడకలా ఉందని, దాన్ని వెంటనే కాల్చివేయాలని ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సంగాల శివకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం నిర్వహించిన సమావేశంలో శివకృష్ణ మాట్లాడుతూ కులగణన పూర్తిస్థాయిలో తప్పుడుగా ఉందని, అగ్రకులాల జనాభాను 16శాతానికి పెంచడం దారుమన్నారు. 60 శాతం ఉన్న బీసీలను, 20శాతం ఉన్న ఎస్సీలను తక్కువ చూపించడం అన్యాయమన్నారు. ఇది కుట్రపూరిత నివేదిక అని, వెంటనే ప్రభుత్వం కులగణను రద్దు చేసి సమగ్రంగా చేపట్టాలన్నారు. లేకపోతే డీఎస్పీ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలను ఏకం చేసి తీవ్రస్థాయిలో ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు.



అరూరికి మాజీ ఎంపీటీసీ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తల్లి ఆరూరి వెంకటమ్మ మరణించగా గురువారం పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర అరూరి రమేష్‌ను పరామర్శించారు. ముందుగా మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రమేష్‌కు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు బొట్ల కనకరాజు తదితరులు ఉన్నారు.



మార్కెట్ మాజీ చైర్మన్‌కు చల్లా, పెద్ది పరామర్శ

నవతెలంగాణ-గీసుగొండ

వరంగల్ మహానగర పరిధిలోని 15వ డివిజన్ మొగిలిచెర్ల గ్రామానికి చెందిన వరంగల్ ఎనుమాముల మార్కెట్ మాజీ చైర్మన్ చింతం సదానందం తల్లి వెంకటలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం పరకాల, నర్సంపేట మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి సదానందంను పరామర్శించి వెంకటలక్ష్మి పార్థివ దేహానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లి గ్రామంలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీదూడల మల్లికార్జునస్వామి ఆలయ అభివృద్ధి పునర్నిర్మాణ కోసం గోపనపల్లికి చెందిన క్రీశే. రొడ్డ దీపరాణి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు దూడయ్య-విజయ వారి కుమారులు రవికిరణ్, దిలీప్‌లు రూ.లు 10,116లను గురువారం ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజుకు అందజేశారు.

కులగణన రిపోర్టుపై బీసీ ఐక్య వేదిక ఆగ్రహం

నవతెలంగాణ- వర్ధన్నపేట

కుల గణన సర్వే మొత్తం తప్పుల తడకగా ఉందని బీసీ జనాభా తక్కువ చూపించి ఓసీ జనాభా ఎక్కువగా చూపించారని వర్ధన్నపేట బీసీ ఐక్యవేదిక సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పట్టణ కేంద్రంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. సర్వేలో పాల్గొన్న జానారెడ్డి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఈ కమిటీలో ఉండడమే దీనికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక సభ్యులు పూజారి రాజు, ఆరేల్లి నాగార్జున్, వడ్లకొండ మణిదీప్, ఆవుల ప్రవీణ్,దాసరి రాజు, వాశికర్ల శేఖర్,రామగిరి క్రాంతి,గౌరవ్, ఆడేపు ప్రకాష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
శుక్రవారం | ఫిబ్రవరి 07, 2025 | www.navatelangana.com

కార్పొరేట్‌లకు దేశ సంపదను దోచిపెట్టే బడ్జెట్

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతుల దహనం



నవతెలంగాణ-హసన్‌పర్తి

భారత పార్లమెంటులో ఇటీవల దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారాం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టే విధంగా ఉందని మండల సీపీఐ(ఎం)పార్టీ కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు అన్నారు. గురువారం సీపీఐ (ఎం) పార్టీ హసన్ పర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎర్రగట్టుగుట్ట వద్ద కేంద్ర బడ్జెట్ పత్రాలను దహనం చేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ దేశ జనాభాలో అత్యధికంగా 90శాతం మంది ప్రజలు దేశ సంపద సృష్టికర్తలైన కార్మికులకు, వ్యవసాయ కార్మికులకు, రైతులకు బడ్జెట్లో అన్యాయం జరిగిందని అన్నారు. ఈ బడ్జెట్ పేదలపై పన్నులు వేసి అతికొద్ది మంది కార్పొరేట్లకు దేశ సంపదను దోచి పెట్టే బడ్జెట్ అని విమర్శించారు. బడ్జెట్ సమావేశాల్లో సంపద సృష్టికర్తలకు వాటా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)మండల కమిటీ సభ్యులు నాంపల్లి మౌనిక, కార్మిక సంఘం నాయకులు అయినాల రామలింగేశ్వర రావు, సీపీఐ(ఎం) నాయకులు శంకర్,సామి,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

- మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్



నవతెలంగాణ-భీమదేవరపల్లి / ఎల్కతుర్తి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ వెంకట సాయిగార్డెన్స్‌లో, ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎస్ఎన్ఆర్ గార్డెన్స్‌లలో వేరువేరుగా బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులను వివరించి ఎక్కువ సంఖ్యలో సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పిటిసిలు గెలిపించుకోవాలన్నారు. పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు మండల సురేందర్, మాజీ ఎంపీపీ లు సంఘ సంపత్ జక్కుల అనిత రమేష్, మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్, నాయకులు షరీపోద్దీన్, గూడెల్లిరాజిరెడ్డి,మాడిశెట్టి కుమారస్వామి, కండే సుధాకర్, శనిగరపు సదానందం, రజనా చారి, నవాబ్, పాషా, ఎల్కతుర్తి సమావేశంలో సొసైటీ చైర్మన్ రవీందర్‌గౌడ్, వైస్‌చైర్మన్ శేషగిరి, మాజీ ఎంపీపీ కోమల, వైసీపీ నగేష్, సీనియర్ నాయకులు మహేందర్, ఎల్తూరి స్వామి, పోరెడ్డి రవీందర్ రెడ్డి, మైపాల్‌రెడ్డి, వినయ్‌కుమార్, ఎండి.మదర్, నాకుడుశంకర్, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ సేవలు విస్తరించాలి

నవతెలంగాణ-ఐనవోలు

లయన్స్ సేవలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరింప జేయాలని ఇందుకు గాను సమాజ సేవా తత్పరులతో నూతన క్లబ్స్ లను స్థాపించాలని లయన్స్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ హనుమండ్ల రాజి రెడ్డి పిలుపునిచ్చారు. 320ఎఫ్ పరిధిలోని రీజియన్ చైర్మన్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో గల జన్నపురెడ్డి మ్యాంగో రీజియన్ మీట్ బుధవారం నగర పరిసరాలలోని మ్యాంగో రిసర్ట్ లో అర్ధరాత్రి వరకు నేత్ర పర్వంగా జరిగింది. రీజియన్ ప్రధమ మహిళ జన్నపురెడ్డి రోజరాణి జ్యోతి వెలిగించారు.ఈ కార్యక్రమం లో భాగంగా రీజియన్ క్లబ్స్ చేసిన సేవా కార్యక్రమములపై పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు ప్రచురించిన బ్రోచర్ ను పాల్గొన్న అతిధులు ఆవిష్కరించారు.

కేజీబీవీలో సైన్స్ టాలెంట్ టెస్ట్




నవతెలంగాణ-ఎల్కతుర్తి

గురువారం ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని హుజరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ అనిత దేవి మాట్లాడుతూ, విద్యార్థులలో దాగి ఉన్న జ్ఞానాన్ని వెలికి తీయుటకు టాలెంట్ టెస్టులు ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ వి.కీర్తన, ఈ.శ్వేతబిందు, బిహనీ, ఎం.అలేఖ్య లకు శంకర్‌నారాయణ డిక్షనరీలు, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయినీలు తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న భేషరతుగా క్షమాపణ చెప్పాలి

- రెడ్డి సంఘం రాష్ట్ర జిల్లా రాష్ట్ర అధ్యక్షులు జైపాల్ రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రెడ్డిసంఘంపై తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్య లు రెడ్డి సంఘం మనోభావా లను దెబ్బతీస్తున్నాయని రెడ్డి సమాజానికి వెంటనే భేషరతుగా క్షమాపణ చెప్పి ఎమ్మెల్సీగా తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని తెలంగాణ రాష్ట్ర, జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి, అర్జులు కిషన్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు అర్జులు కిషన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో వర్గాల మధ్య చిచ్చుపెట్టేలా మాట్లాడిన మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుండి వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలన్నారు. తీన్మార్ మల్లన్నకు దమ్ముంటే ఎమ్మెల్సీపదవికి రాజీనామా చేసి రెడ్ల ఓట్లు లేకుండా మళ్లీ గెలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రావుల నరసింహారెడ్డి, నల్ల రాజిరెడ్డి, జైహింద్ రెడ్డి, వీసం సురేందర్‌రెడ్డి, చింతల హరికృష్ణరెడ్డి, కట్ట రఘు పాల్ రెడ్డి, రాధారపు సంజీవరెడ్డి, పెద్ది ఇంద్రసేనారెడ్డి, గొంగిడి ప్రభాకర్ రెడ్డి, మట్ట రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం

నవతెలంగాణ-ఆత్మకూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆసెంబ్లీ వేదికగా ప్రవేశపెట్టిన బీసీ కుల గణన పై చట్ట బద్దత కల్పిస్తూ,ఎస్సీ వర్గీకరణకు మంత్రివర్గం ఆమోదం తెలపటం పట్ల గురువారం హౌజుబుజుర్గు కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి దామేర రాజు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, మంత్రుల, స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు.

ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ ఫిబ్రవరి 4వ తేదీ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మర్చిపోలేని ఒక సువర్ణ దినంగా మారిందన్నారు. అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్క్‌సుమలత రజనీకర్, మాజీసర్పంచ్ షేక్ హిమం, గ్రామ ఉపాధ్యక్షులు బషీర్, మండల కుమారు, డైరెక్టర్ షేక్ నవీర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎస్‌కె.మౌల, బొల్లెపల్లి సురేష్, ఉప్పరి మొగిలి, జన్నుకుమార్, స్వామి, టీసి హుస్సేన్,బొబ్బిలి, సైదొలి,చేరాలుఓదేలు, సలీం, కరీం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

నడికుడలో....

నడికుడ : పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు యార రఘు ఆధ్వర్యంలో సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెరుకుపల్లి రాం చంద్రరెడ్డి, చెరుకుపల్లి సమ్మిరెడ్డి, అనంత్ రెడ్డి, చెరుకుపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రజినీకార్, నరహరిశెట్టి రఘు, అనిల్, విష్ణు, దామోదర్, ఆదమ్ సాబ్, రజాక్, సర్వర్, తిరుపతి, అజీజ్, సారంగపాణి, ఎరుకల అంజిరెడ్డి, మహమ్మద్ అజీత్ తదితరులు పాల్గొన్నారు.

వేటగాళ్లకు కౌన్సిలింగ్

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామంలో గురువారం ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన 9మంది వేటగాళ్లు వేట సామాగ్రిని పట్టుకొని సంచరిస్తున్నారని సమాచారం అందగ ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ హనుమకొండ జిల్లా సభ్యులు మారెపల్లి సునిల్ వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు.

గర్భిణీలకు మెరుగైన వైద్యమందించాలి : డీఎంహెచ్ఓ



నవతెలంగాణ-ఆత్మకూరు

గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్యం అందించాలని హనుమకొండ జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య అన్నారు. ఆత్మకూరు మండలంలోని నీరు కుళ్ళ, గుడెప్పహడ్, ఆత్మకూరులోని ఆరోగ్య ఉప కేంద్రాలను ఆయన గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి బాలింతలకు అందించే వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్యం అందించి సహజ ప్రసావం కొరకు ప్రోత్సహించాలని సూచించారు. అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ఆత్మకూరు ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించారు.

ఆశ కార్యకర్తకు పరామర్శ

నీరుకుల్ల ఆశ కార్యకర్త పూలమ్మ విధి నిర్వహణకు వెళ్లి వస్తుండగా ప్రమాదం జరిగింది . విషయం తెలుసుకొని ఆమెను పరామర్శించి, సత్వర చికిత్స కొరకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డాక్టర్ స్పందన సూపర్వైజర్ సంపత్ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పెద్ద సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి రూ.5వేల కోట్లు కేటాయించాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మత్స్యకారుల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.5వేల కోట్లు కేటాయించి అభివృద్ధికి కృషి చేయాలని హైదరాబాద్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్‌పర్సన్ కొప్పు పద్మ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో గొడుగు వెంకట్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వరంగల్ మహా నగరంలో చేపలు అమ్ముకునే చోటనే శాశ్వత రిటైల్ చేపల మార్కెట్లను నిర్మించి వరంగల్ మహానగరంలో 10ఎకరాల స్థలం కేటాయించి రూ.50 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన చేపల ఎక్స్ పోర్ట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి మత్స్య సొసైటీకి రూ.10 లక్షల ఉచిత రుణాలు ఇవ్వాలని, వరంగల్ మహానగరంలో 10ఎకరాల స్థలం కేటాయించి రూ.50 కోట్లతో హోల్‌సేల్ చేపల ఎక్స్‌పోర్టు కేంద్రాన్ని నిర్మించాలని డిమాండ్‌చేశారు. మత్స్య వృత్తిపై ఆధారపడి ప్రత్యక్షంగా 3 కోట్ల మంది మత్స్యకారులు ఉపాధి పొందుతున్నారు. దేశానికి కోట్లాది రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని మత్స్య సంపద ఎగుమతుల ద్వారా సంపాదిస్తున్నా మత్స్యకారులకు 2025 బడ్జెట్లో నామమాత్రంగా కేటాయించడం చాలా అన్యాయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జలవనరులు చెరువులు, కుంటలు, నదీ పరివాహక ప్రాంతాల భూములను శాటిలైట్ ద్వారా సర్వే చేయించి పూడికలు తీయించి ఫెన్సింగ్ వేయాలని, జలవనరులను కబ్జాలు, కాలుష్యం నుండి కాపాడి మత్స్యవృత్తిని కాపాడాలని రాజలింగం పిలుపునిచ్చారు. టీఎంకేఎంకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ మాట్లాడుతూ ప్రతి మండల కేంద్రంలో, గ్రేటారు వరంగల్ పరిధిలో కార్పొరేషన్నే మత్స్య మహిళలు చేపలు అమ్ముకుంటున్న చోటనే చేపల మార్కెట్లు నిర్మించాలని డిమాండ్ చేశారు.

వరంగల్ మహానగరంలో 10ఎకరాల స్థలం కేటాయించి రూ.50 కోట్లతో అంత ర్జాతీయ ప్రమాణాలతో కూడిన హోల్‌సేల్ చేపల మార్కెట్‌ను నిర్మించాలని వెంకట్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మత్స్యకారులకు జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిం చాలని గొడుగు వెంకట్ కోరారు.

ఈ కార్యక్రమంలో టీఎంకేఎంకేఎస్ జిల్లా అధ్య క్షులు నిమ్మల విజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు జునాగరి దుర్గయ్య, తెట్టె రవి, పిట్టల రవి, దువ్వ సమ్మక్క, జిల్లా సహాయ కార్యదర్శులు మోరే కుమార్, మాటూరి సమ్మయ్య, నీలం భానుచందర్, మౌతాం పవన్,గోల్కొండ హిమబిందు, మోరెరాధికా, కుక్కల సరోజన, మమ తా, సమ్మక్క, పిట్టల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రెండేళ్ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి



నవతెలంగాణ-సుబేదారి

గత రెండేళ్లుగా ట్రెజరీల్లో ఆమోదం పొంది ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండేళ్లుగా సెలవు జీతాలు, సప్లిమెంటరీ వేతనాలు, మెడికల్ బిల్లులు, జీపిఎఫ్, పెన్షన్, టిఎస్ జీఎల్ఐ తదితర బిల్లులు విడుదల కాకపోవడంతో ఉద్యోగులు, గత మార్చి నుండి రిటైరైన ఉద్యోగులకు గ్రాట్యుటీ, కమ్యుటేషన్ మొత్తాలను చెల్లించకపోవడం వల్ల పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిపడిన నాలుగు వాయిదాల డిఎలు వెంటనే ప్రకటించాలని, పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి ఉద్యోగ సంఘాలతో చర్చించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిఓ 317 బాధితులకు న్యాయం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పాత విధానాన్ని కొనసాగించడం విచారకరమన్నారు. జిఓ 317 ను సవరించి బాధితులందరికీ న్యాయం చేయాలని రవి డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేయాలని, 2003 డియస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, రాష్ట్రంలో అన్ని జిల్లాలకు డిఈఓ, అన్ని మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేసి, రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆరేళ్లలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం దిశ గా, అభివృద్ధే లక్ష్యంగా పనిచేసిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి ఎమ్మెల్సీ గా గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు డి కిరణ్ కుమార్, హనుమకొండ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రవీందర్ రాజు , పెండెం రాజు. జిల్లా కార్యదర్శి మోజెస్ జిల్లా కమిటీ సభ్యులు రామ్మోహన్ ఆచారి, తావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు త్వరగతిన కొత్త పంట రుణాలు ఇవ్వాలి : మార్నేని



నవతెలంగాణ-నయీంనగర్

రుణ మాఫీ 2024 కింద లబ్ది పొందిన రైతులకు త్వరగతిన తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు. వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో గురువారం డీసీసీబి బ్యాంక్ మేనేజర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశం సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అదేవిధంగా అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలీడ్ ఆధార్ లు గా ఉన్నటువంటి ఎర్రర్ లను ప్రభుత్వం అనుమతితో సరియైన ఆధార్ కాపీలను సమర్పించి రైతులకు లబ్ది చేకూరేలా చేయాలని, నిర్దేశించిన టార్గెట్స్ అన్నింటిని గడువు లోగా సాధించాలని, ప్రతి నెల వారీగా వ్యక్తిగత పెర్ఫార్మన్స్ ఇంప్రూవ్ అవ్వని యెడల తగిన చర్యలు తీసుకోవాలని సీఈఓను ఆదేశించినారు. సంఘాల ద్వారా ఇచ్చి ఉన్న రుణాలను కూడా లీగల్ గా కవర్ చేసి రికవరీ చేసి సంఘాలను పటిష్టం చేయాలని,ఐ ఆర్ ఏ సి నామ్స్ కి లోబడి 31మార్చి 2025 సంవత్సరానికి గాను నిరార్ధక ఋణాలుగా వర్గీకరించబడిన మొండీ బకాయిలను 2శాతం కి మించకుండా రికవరీ చేయాలనీ మేనేజర్లను ఆదేశించారు. ఎన్పిఏ 2శాతం లోబడి టర్నోవర్ 2500 కోట్లకు చేరుకునేలా ప్రయత్నం చేయాలని అన్నారు. తదుపరి జరగబోయే నాబార్డ్ వారి సమీక్ష నందు కూడా మన బ్యాంక్ ఏ ర్యాంకు అవార్డు గా పొందడానికి అందరూ ఆర్బీఐ, నాబార్డ్ వారి ఆదేశాలను పటిస్తూ బ్యాంక్ అబివద్ధికి కషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్,డీజీఎం అశోక్,ఏజిఎంలు మధు,గొట్టం స్రవంతి, బోడ రాజు,గంప శ్రవంతి,కష్ణ మోహన్, డిఆర్ ఓఎస్డీ విజయ కుమారి,వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణలో అందరు భాగస్వాములు కావాలి

వరంగల్ పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ ఎన్ రవి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జనవరి మాసంలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ 11 కార్యక్రమంపై బాలల సంరక్షణ అనే అంశంపై సమీక్ష సమావేశం పోలీస్, ఇతర ప్రభుత్వ శాఖలు ఎన్జీవోల ప్రతినిధులతో హనుమకొండలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ వరంగల్ వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ సంయుక్తంగా సమీక్ష సమావేశమును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అడిషనల్ డీసీపీ ఎస్.రవి మాట్లాడుతూ సమాజంలో పోలీసు ఇతర ప్రభుత్వ శాఖలు బాలల సంరక్షణ కొరకు పనిచేసినా కూడా ఇంకా బాలలహక్కుల ఉల్లంఘన జరుగుతుందని బాలలహక్కుల పరిరక్షణలో బాలల హక్కుల ఉల్లంఘనకు పాల్పడిన వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. జనవరి మాసంలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో అందరూఐక్యంగా, సమన్వయంగా మంచి ఫలితాలు సాధించారని దీని ద్వారా 162 మంది పిల్లల్ని రెస్క్యూచేసి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర శ్రీకాంత్, అన్నమనేని అనిల్ చంద్రరావు, కే.వసుధ, ఉప్పలయ్య, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ హనుమకొండ వరంగల్ జనగామ జిల్లాల సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు

ధర్మసాగర్ తహసిల్దార్ జి.సదానందం



నవతెలంగాణ-ధర్మసాగర్

మండలకేంద్రంలో సర్వే నంబర్ 1058లో ఉన్న ప్రభుత్వ భూమిని ఎవరైనా ఆక్రమిస్తే చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ సదానందం అన్నారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలం కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న ప్రభుత్వ భూమి 1058 సర్వే నంబర్ లో 24 గంటల భూమిని మండల కేంద్రానికిచెందిన ఒక వ్యక్తి అక్రమంగా కబ్జాలో ఉండి వ్యవసాయం చేస్తుండగా ఆ భూమిని బుధవారం స్థానిక సర్వేయర్‌తోసర్వే నిర్వహించి, ప్రభుత్వ భూమిగా గుర్తించి,స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆ భూమిలో హద్దులు పాతి, ముళ్లకంచెను ఏర్పాటుచేశామని, ఆ భూమిలో ఎవరైనా ఆక్రమణ చేసినట్లయితే, అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పత్రిక ముఖంగా తెలియజేస్తూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామని ఈ భూమిలో అక్రమంగా కంచెను ఎవరైనా తొలగించిన ఆక్రమించిన ఊరుకునేది లేదని తెలిపారు.

ఏకశిల ప్రైమ్‌లో సహపంక్తి భోజనాలు



నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని ఏకశిలప్రైమ్ పాఠశాలలో తెలుగు పాఠ్యాంశంలోని ఇతివత్తాన్ని ఆధారంగా చేసుకొని సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి మాట్లాడుతూ నేటి ఉరుకుల పరుగుల జీవితంలో నేటి తరం పిల్లలకి అలాంటి నైతిక విలువలు మానవతా విలువలు మనమంతా ఒక్కటే అనే మంచి భావన ఏర్పాటు చేయడంలో భాగంగా తెలుగు ఉపాధ్యాయుల సహకారంతో సహపంక్తి భోజన కార్యక్రమాన్ని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్, విజయ్ కుమార్, నవీన్, స్వరూప రాణి, మమత, వినయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలకు వందరోజుల ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సుబేదారి

ఆర్ఆర్‌బి, ఎస్ఎస్‌సి, బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ ఫౌండేషన్ కోర్సు కోసం 100రోజుల ఉచిత శిక్షణహనుమకొండ బిసి స్టడీ సర్కిల్ నందు ఇవ్వబడునని వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఉపసంచాలకులు జి.రాంరెడ్డి తెలిపారు. **www.tgbcstudycircle.cgg.gov.in** ఆన్‌లైన్ ద్వారా 9వ తేదీ ఫిబ్రవరి వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతాలో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు మించకూడదని ఆయన పేర్కొన్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా రిజర్వేషన్ నియమం ప్రకారం ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. అర్హత గల అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఫిబ్రవరి 12 నుండి 14 వరకు ఉంటుందని, ఫిబ్రవరి 15 వ తేదీ నుండి ఉచిత శిక్షణ ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు. వివరాలకు 0870-2571192, 040-24071178 ను సంప్రదించాలని కోరారు.

'ఛలో విద్యుత్ సౌదా' విజయవంతం చేయాలి

- టీవీఏసి జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఈశ్వర్‌రావు



నవతెలంగాణ-నక్కలగుట్ట

టీవీఏసి జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్టిజన్ కన్వర్షన్ యాత్ర లో భాగంగా గురువారం హనుమకొండలోని ఎన్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయం వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా జేఏసీ కన్వీనర్ కందికొండ వెంకటేష్ సభకు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఈశ్వరరావు, కన్వీనర్ వజీర్‌లు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ పోస్టులోకి కన్వర్షన్ చేయాలని, విద్యార్హతను బట్టి కన్వర్షన్ అమలు చేయాలని కన్వర్షన్ జరిగేంతవరకు జేఎల్ఎం, సబ్ ఇంజనీర్, ఇతర పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వరాదని, ఆర్టిజన్ కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తమ పాదయాత్రలో పూర్తిస్థాయి రెగ్యులేషన్ చేస్తామని హామీ ఇచ్చిన విషయం గుర్తుచేస్తూ యాజమాన్యం, ప్రభుత్వం తొందరగా కన్వర్షన్ పై నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఆర్టిజన్ కన్వర్షన్ ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. ఈనెల 20న ఛలో విద్యుత్ సౌదా కార్యక్రమం తలపెట్టిన విషయం గుర్తు చేస్తూ కార్మికులు వేలాదిగా తరలి విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రభుత్వానికి ఆర్టిజన్ కార్మికుల సత్తా చూపించాల్సిన అవసరం ఉందని ముక్తకంఠంతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీవీఏసి జేఏసీ రాష్ట్ర వైస్‌చైర్మన్ నరేందర్, ఫైనాన్స్ సెక్రటరీ సదానందం, రాష్ట్ర నాయకులు రఘునాథరెడ్డి,చంద్రారెడ్డి, అమనుల్లా, వరంగల్ జిల్లా చైర్మన్ బండారి ఐలయ్య, రాజన్న, కేటీపీపీ జేఏసీ చైర్మన్ ఓదెలు, ములుగుజిల్లా చైర్మన్, కన్వీనర్ సురేష్‌రెడ్డి, భూపాలపల్లి కన్వీనర్ కోటి, శ్రీకాంత్, జయచందర్, సజన, రాజేష్,రాజేందర్, శ్రీనాథ్, శ్రీనివాస్ బాబు, ఇందిరా, కళ్యాణి, మహేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎస్సీవర్గీకరణ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం ఆధ్వర్యంలో సీఎంను ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె మహేందర్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షోభంలో కొనసాగుతున్న దేశ ఆర్థిక వ్యవస్థ

నవతెలంగాణ-భీమదేవరపల్లి

దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం సంక్షోభంలో కొనసాగుతుందని మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఆయన విలేకరుల సమావేశంలో గురువారం మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల కనుసన్నల్లో నడుస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రజా సంక్షేమం మర్చి దేశ వ్యవస్థను తమ గుప్పిట్లో పెట్టుకుని కేంద్రప్రభుత్వం రాజకీయదృష్టితోనే పరిపాలన కొనసాగిస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గతంలో ఇచ్చిన హామీలను అమలుచేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. రైతులు పేదవారు సంక్షేమ పథకాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐరాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు, కర్రే లక్ష్మణ్, రైతు సంఘ నాయకులు కొంగల రామచంద్రారెడ్డి, ఆఖరి రమేష్, మార్పు సంజీవరెడ్డి, సుంచు కుమారస్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల నియంత్రణాధికారిగా సుధీర్

నవతెలంగాణ-సుబేదారి

సుబేదారి కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పరీక్షల విభాగం నియంత్రణ అధికారిగా కంప్యూటర్స్ విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ సుదీర్ ను నియమిస్తూ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకర జ్యోతి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పదవిలో సంవత్సరకాలం కొనసాగుతారని ఉత్తర్వులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధీర్ ను కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, డాక్టర్ కర్ణాకర్, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ గిరిప్రసాద్, డాక్టర్ నహీదా పర్వీన్ తదితరులు అభినందించారు.

రాజకీయాల్లో యువతపాత్ర కీలకం : చల్లా



నవతెలంగాణ-పరకాల

రానున్న రోజుల్లో రాజకీయాల్లో యువత పాత్ర కీలకం కానుందని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం హన్మకొండలోని వారి నివాసంలో సంగెం, గీసుగొండ, ఖిలా వరంగల్ మండలాలకు చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకులతో సమావేశయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలు ప్రజల్ని మోసగిస్తున్న తీరు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని యూత్ నేతలకు సూచించారు. పార్టీ శ్రేణులు, యువత సమిష్టి కృషితో రానున్న ఎన్నికల సత్తా చాటాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూ త్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

దామెర : మండలంలోని ఊరుగొండకు చెందిన గొంది వెంకట్ రెడ్డి ఇటీవల మరణించగా ఆయన దశదినఖర్మలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ ప్రెసిడెంట్ గండు రామకష్ణ, మాజీ వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, పిఎసిఎస్ చైర్మన్ బొల్లు రాజు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

సుబ్రమణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామంలో జరుగుతున్న ఆదిత్యాది నవగ్రహ పునఃప్రతిష్ట, సుబ్రమణ్యేశ్వర స్వామి దేవత విగ్రహ కార్యక్రమానికి మాజీ జడ్పీ చైర్పర్సన్, బిఆర్ఎస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, నాయకులు మారెపల్లి మోహన్, వసుల ప్రవీణ్ కుమార్, గాజె రాజేందర్, దాసి శ్రావణ్‌కమార్, మారెపల్లి నందం, గంటా శ్యాంసుందర్ రెడ్డి,కిష్టయ్య కరణ్‌బాబు, నారాయణ రెడ్డి, రామరాజు, సుభాష్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

3

జయశంకర్
ములుగు - భూపాలపల్లి

శుక్రవారం ఫిబ్రవరి 07, 2025

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపానికి గురై మద్యానికి బానిసైన యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలకేంద్రంలో గురువారం జరిగింది. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం... మండలకేంద్రానికి చెందిన గుండారపు నరేష్ (33)కు 14 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. పెళ్ళైన కొంత కాలం నుండి మద్యానికి బానిసై తాగి రావడంతో భార్య పుట్టింటికి వెళ్ళి మూడు సంవత్సరాలు తల్లి గారింటి వద్దే ఉంది. 2నెలల క్రితం తిరిగి కాపురానికి వచ్చింది. పది రోజుల నుండి నరేష్ గతంలో మాదిరిగా తాగుతుంటే ఇంటిలో డబ్బులు లేవని, ఇక్కడ సరిగా పని దొరకడం లేదని భార్య పుట్టింటికి తిరిగి వెళ్ళింది. నరేష్ ఫోన్ చేసినా కాపురానికి రాకపోవడంతో మద్యం తాగిన మైకంలో మనస్తాపానికి గురై గురువారం ఇంట్లో దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తల్లి గుండారపు వెంకట లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విశ్వబ్రాహ్మణ(విశ్వ కర్మ) ఐక్య సంఘం అధ్యక్షుడిగా శీనివాస్‌చారి



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల కేంద్రంలో విశ్వ బ్రహ్మణ సంఘం మండల అధ్యక్షుడు మొగుళోజు భగవత్‌చారి ఆధ్వర్యంలో గురువారం చిట్యాల గ్రామ విశ్వ కర్మ అధ్యక్షుని ఎన్నిక నిర్వహించారు. భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ ంగారపు రంగాచారి హాజరయ్యారు. చిట్యాల గ్రామ విశ్వ కర్మ అధ్యక్షునిగా చిలుముల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షునిగా కల్వచర్ల వీరబ్రహ్మం, ప్రధాన కార్య దర్శిగా శంగారపు రామ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా చిలుముల రమణాచారి, సహాయ కార్యదర్శిగా కల్వచర్ల రాము, కోశాధికారిగా చిలుముల రాజేందర్, సలహాదారులుగా కల్వచర్ల సత్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చిలుముల రాజమౌళి, కోశాధికారి కల్వచర్ల కృష్ణమూర్తి, యూత్ విశ్వబ్రాహ్మణ సంఘం మండల ప్రధాన కార్యదర్శి మాటూరి లవన్ బాబు, ఉప్పుల రాజేం దర్, కల్వచర్ల యుగేందర్, చిలుముల రాజేష్, పరిపూర్ణాచారి, కిషోర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ఆలయం ముస్తాబు



నేటి నుంచి మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు

- హాజరు కానున్న పీఠాధిపతులు,
- భారీగా రానున్న సందర్శకులు

నవతెలంగాణ-కాళేశ్వరం

కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం కాళేశ్వరంలో నేటి నుంచి మూడు రోజుల పాటు ఆలయ ప్రాంగణంలో మహా కుంభాభిషేకం జరుగనుంది. దేవాదాయ ధర్మాదయశాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. మహాకుంభాభిషేకం 1982లో అప్పటి శంగేరి పీఠాధిపతుల మీదుగా జీర్ణోద్ధరణ, కుంభాభిషేకం జరిగింది. మళ్ళీ ఇప్పుడు నిర్వహిస్తున్నారు. 3రోజుల పాటు భక్తజనంతో ఆలయం కిటలాడనుంది. ఈ మేరకు పనులు పూర్తి చేసారు. పీఠాధిపతులు, శిష్య బృందం వారు కుంభాభిషేకం నిర్వహించేందుకు నాలుగు దిక్కులా రాజగోపురాలు, ప్రధాన ఆలయం, సరస్వతీ, శుభానందదేవి అమ్మవారి ఆలయంతోపాటు అనుబంధ ఆలయాలు సంగమేశ్వర, దత్తాత్రేయ, ఆదిముక్తీశ్వర, శ్రీ సీతరామాలయం, ప్రాకార ఆలయాలైన విజయగణ పతి, సుబ్రమణ్య, సూర్య, చండీశ్వర ఆలయాలకు కలశ సంప్రోక్షణ నిర్వహణకు సిద్ధం



అయ్యాయి. అన్ని శాఖల అధికారులు కాళేశ్వరం చేరుకొని పనులు పూర్తి చేసారు. నేటి నుంచి మూడు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టనున్నారు. చివరి రోజు ఉదయం 10:42గంటలకు మహా కుంభాభిషేకం, హారతి, తదితర పూజా కార్యక్రమాలతోపాటు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు.

ఏర్పాట్లు చేసాం : ఆలయ ఈఓ మహేష్



కాళేశ్వరం ఆలయం మహాకుంభాభిషేకానికి రానున్న భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం. పీఠాదిపతులు, అర్చకులు, స్వాములు గోపురం పైకి ఎక్కేందుకు వరంజాలు ఏర్పాటు చేశాం. విద్యుత్ లైట్లు, తాగునీటి వసతి, భక్తులకు సరిపడా లడ్డు, పులిహోర ప్రసాదం ఇతర సదుపాయలు ఏర్పాట్లు చేసాం. కుంభాభిషేకం ఉత్సవాలను విజయవంతం చేసేందుకు సందర్శకులు తరలిరావాలి.

అధిక సంఖ్యలో వచ్చి దర్శనం చేసుకోవాలి : ఆలయ ఉప ప్రధాన అర్చకులు పణింద్ర శర్మ



1982 సంవత్సరం తర్వాత ఇప్పుడు చేస్తున్న మహాకుంభాభిషేకం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఉత్సవమూర్తులను దర్శించుకుంటే మహా పుణ్యం, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందాలి. ఆలయంలో తుని తపోవనం ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామివారు ముఖ్య అతిథులుగా వచ్చి పూజలు చేయనున్నారు.

కుంభాభిషేకం మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

కాళేశ్వర ముక్తేశ్వరస్వామి పుణ్య క్షేత్రంలో మూడు రోజుల పాటు జరిగే మహా కుంభాభిషేకం మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో ఫిబ్రవరి 7 నుండి 9వ తేదీ వరకు నిర్వహించనున్న మహా కుంభాభిషేకం మహోత్సవాల రోజు వారి కార్యక్రమాలపై గురువారం షెడ్యూల్ ప్రకటించారు. సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. స్వామి వారి తీర్థ ప్రసాదాల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్య ఏర్పాట్లను పటిష్టంగా అమలు చేసేందుకు అధికారులకు విధులు కేటాయించినట్లు తెలిపారు. 42 సంవత్సరాలు తరువాత జరుగుతున్న అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ మహోత్సవాలను సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. సమీప జిల్లాల నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి సందర్శకులు వచ్చే అవకాశం ఉన్నందున బందోబస్తు, రద్దీ నియంత్రణ, వా హనాలపార్కింగ్ వంటి చర్యలు చేపట్టామన్నారు.

రోజువారి అభిషేకాలు బంద్ : ఈఓ మహేష్



కాళేశ్వరం :శ్రీ కాళేశ్వరముక్తేశ్వరస్వామి ఆలయంలో రోజువారి అభిషేకాలు, పూజలు మూడు రోజుల పాటు బంద్ చేసినట్లు ఆలయం ఈఓ మహేష్ తెలిపారు. ఆలయం ఈఓ కార్యాలయంలో విలేకరులతో సమావేశమై ఆయన మాట్లాడారు. మహా కుంభాభిషేకం మహోత్సవాల షెడ్యూల్ ప్రకటిం చారు. ఉచిత లడ్డు ప్రసాదం, అన్న ప్రసాదం అంద జేయనున్నట్లు తెలిపారు. మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

మినీ మేడారం జాతరకు సర్వం సిద్ధం



- ముందస్తుగా పనులు పూర్తి
- మినీ జాతరను విజయవంతం చేయాలి
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో ఫిబ్రవరి 12 నుండి 15 వరకు నిర్వహించే మినీ మేడారం జాతర సర్వం సిద్ధమైంది. మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతల మినీ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తుల సౌకర్యార్థం మినీ మేడారం జాతర విజయవంతం చేయడానికి ముందు నుంచే ప్రత్యేక ప్రణాళికతో అన్ని శాఖల అధికారులు, పూజారులు సమన్వయంతో ముమ్మరంగా పనులు చేపట్టి, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. గురువారం తాడ్వాయి మండలం లోని మేడారం లో పలు శాఖల అధికారులతో కలిసి వైద్య శిబిరం, జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలను, మహిళలు బట్టలు మార్చుకోవడానికి ఏర్పాటు చేసిన గదులను పరిశీలించిన అనంతరం గద్దెల ప్రాంతంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. జాతరకు 10 నుండి 20 లక్షల మంది వచ్చే అవకాశం ఉండడంతో దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. నాలుగు రోజులపాటు జరిగే జాతర సందర్బంగా నిరంతరం విద్యుత్ సరఫరా వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటారని తెలిపారు. అత్యవసర సమయాలలో ఇబ్బందులకు గురయ్యే వారిని జిల్లా కేంద్రానికి తరలించడానికి వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద



తొక్కిసలాట, చోరీలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జంపన్న వాగు, గద్దెల ప్రాంతం, మేడారం పరిసర ప్రాంతాలలో నిరంతరం శుభ్రం చేయించాలని ఆదేశించారు. భారీ సంఖ్యలో వాహనాలు వచ్చిన పక్షంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలలో వాహనాలు నిలిపేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతం ఎండల దృష్ట్యా గద్దెల ప్రాంతంలో చలువ పందిర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దాదాపు రూ.5కోట్ల30 లక్షలతో వివిధ పనులను పూర్తి చేసినట్టు చెప్పారు. పలుచోట్ల ప్రత్యేకంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేశామని, తాగునీటి కొరత ఏర్పడకుండా నిరంతరం నీటిని సరఫరా చేస్తామన్నారు. ఆర్టీసీ అధికారులు హనుమకొండ జిల్లా కేంద్రం నుండి నిరంతరం బస్సులను మేడారం నడిపిస్తారని అన్నారు. డీఎస్పి రవీందర్, డీపీఓ దేవ రాజ్, ఎన్పీడీసీఎల్ ఎస్సీ మల్సూర్, డీఈ పులుసం నాగేశ్వరరావు, డీఎంహెచ్ఓ గోపాల్‌రావు, ఇరిగేషన్ ఈఈ నారాయణ, స్థానిక డిప్యూటీ తహసీల్దార్ సురేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పూజారుల భవన నిర్మాణ పనులు ముమ్మరం

నవతెలంగాణ -తాడ్వాయి

ఆసియా ఖండంలో అతిపెద్ద ఆదివాసి గిరిజన జాతరైన మేడారం జాతరలో పూజారులకు ఇబ్బందులు లేకుండా రూ.1.50 లక్షల విలువైన ప్రత్యేక భవనం పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎండోమెంట్ డీఈ సిహెచ్ రమేష్ బాబు, ఏఈ వీర చంద్రావు, ఈవో రాజేంద్రం గురువారం సందర్శించి పరిశీలించారు. పనులు నాణ్యతగా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. భవనం నిర్మాణ పనులు, ప్రహరీ తదితర పనులను కూడా పరిశీలించారు. నిర్మాణ పనులను చూసి ఎండో మెంట్ అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. మేడారం మహా జాతరకు పూజారులకు జాతర సమయంలో నివాసము ఉండటానికి, ప్రత్యేక పూజలు చేసుకోవడానికి నిర్మిస్తున్నారు. దీంతో పూజారులకు జాతర సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా పూజలు నిర్వహించుకోవడానికి ఉపయోగపడుతుంది.



మెరుగైన ఉచిత వైద్య సేవలు



మినీ మేడారం జాతరకు వచ్చే భక్తులకు వైద్య సేవలు అందించడానికి కల్యాణ మండపంలో వైద్యులు నిరంతర వైద్య సేవలందిస్తున్నారు. గురువారం కాటాపూర్, తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించారు. ప్రతి రోజు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు వైద్య సిబ్బంది సేవలందిస్తున్నారు. ఈ రోజు తాడ్వాయి కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు వైద్య సేవలందించారు. జ్వరపీడితులకు, డయేరియా, డిహైడ్రేషన్ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. రోగులకు వైద్య సేవల నుంచి ఉచిత మందులు పంపిణీ చేస్తున్నారు. ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ కాపీలు దగ్ధం చేసి సీఐటీయూ నిరసన



నవతెలంగాణ-ఏటూర్ నాగారంఐటిడిపి

ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి నిధుల కేటాయింపు లేకపోవడంతో తెలంగాణ ప్రజా సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో బడ్జెట్ కాపీలను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ప్రజాసంఘాల పోరాటవేదిక కన్వీనర్ దావూద్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీకి చెందిన 8మంది పార్లమెంట్ సభ్యులు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా ప్రయోజనం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు మాత్రం ప్రభుత్వం నిలబడటానికి కారణమయ్యారన్నారు. కాబట్టి వారికి మాత్రం బడ్జెట్ కేటాయించి తెలంగాణపై వివక్ష చూపడం సమంజసం కాదన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టబద్ధం చేసి ఎంఎస్‌పి చట్టం తెచ్చేది లేదని అందుకు అవసరమైన నిధులు కేటాయించబోమని చెప్పి రైతన్నలను నడ్డి విరిచిందన్నారు. ఎరువులపై సబ్సిడీలో కోత పెట్టి ధరలను పెంచుతూ రైతు ఆత్మహత్యలకు కారణమవుతుందన్నారు. రుణమాఫీ ఊసే లేదని, ఉపాధి హామీ పనులకు రెండు లక్షల కోట్లు బడ్జెట్ కేటాయించాల్సిందిపోయి రూ.86వేల కోట్లు మాత్రమే కేటాయించడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కార్మికులకు కనీస వేతనాల పెంపుదల కోసం, ఇతర శ్రామిక ప్రజల ఆదాయాల మెరుగుదల కోసం ఈ బడ్జెట్‌లో ఎలాంటి ప్రతిపాదనలు చూపలేదన్నారు. తెలంగాణపై సవతి తల్లి ప్రేమను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రజా సంఘాల జిల్లా, మండల నాయకులు ఎండి యాకూబ్. బండారి నరసింహులు. బోట క ష?. నాయిని కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు కే బాలు, డివిజన్ కమిటీ నెంబర్ గణేష్, మండల అధ్యక్షుడు ధనుష్, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఎట్టి చలపతి, తదితరులు పాల్గొన్నారు.

సమయస్ఫూర్తిగా వ్యవహరించాలి

ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కమాండర్ ఎస్కే బెహ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు సమయస్ఫూర్తిగా వ్యవహరించాలని ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కమాండర్ ఎస్కే బెహ్రా తెలిపారు. గురువారం భూపాలపల్లి మండలం మోరంచపల్లి గ్రామంలో ప్రకృతి విప త్తులు, ప్రమాదాలు సంభవించిన సందరాలలో తీసుకోవాల్సిన రక్షణ చర్య లపై కమ్యూనిటి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో 14వ తే దీ వరకు మండల కేంద్రాలు, పరిసర గ్రామాలు, పాఠశాలలు, పరిశ్రమలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రమాదాలు సంభ వించిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. విపత్తు ని వారణ, ఉరుములు, మెరుపులు, పిడుగులు, వడగండ్లు, ఈదురుగాలులు వీచినపుడు ప్రజలు భయాందోళలకు గురికాకుండా సమయస్ఫూర్తితో వ్యవ హరించి సహాయక చర్యలు చేపట్టి ప్రాణాలను కాపాడాలని సూచించారు. ఎన్ఆర్ఎఫ్ బృందాలు నిర్వహించిన డెమోలను, మాక్ డ్రిల్ కార్యక్రమాలను ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో నాగరాజు, ఆర్ఐ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్‌కు సన్మానం



నవతెలంగాణ-చిట్యాల

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల సాంఘిక సంక్షేమ గు రుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి రెండుసార్లు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఆయనను గురువారం పేరెం ట్స్ కమిటీ అధ్యక్షులు సంగి రవి ఆధ్వర్యంలో సన్మానించి శుభాకాంక్షలు తె లిపారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ మెంబర్స్ మారపల్లి మల్లేష్, కన్నూరి రమేష్, కొలుగురీ సదానందం, సుంకరపల్లి భాస్కర్, దండ్రే రమేష్, సుంకరపల్లి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని డీఎంహెచ్ ఓ తనిఖీ



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురు వారం డీఎంహెచ్ఓ మధుసూదన్ ఆస్మిక తనిఖీ చేశారు. పీహెచ్‌సీలోని అన్ని విభాగాలు పరిశీలించారు. ఫార్మసీ, ల్యాబ్, లేబర్ రూమ్, వార్డులను పరిశీ లించి అడ్మిట్ అయిన రోగులను పరామర్శించారు. వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని సూచించారు. ఈ నెల 10న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీ కార్య కర్తలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష, వైద్య ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను ఎంఈఓ సంజీవరెడ్డి సందర్శన



నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాముత్తారం

మహాముత్తారం మండలంలోని గొల్లపల్లి, గండికామారం గ్రామాల్లోని ప్రభు త్వ పాఠశాలలను ఎంఈఓ పాశం సంజీవరెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు తీరు, ఉపాధ్యాయుల మోడల్ లెస్సన్స్, రిజిస్టర్‌లను పరిశీలించారు. ఉపాధ్యాయుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యాయులు కృషి చే యాలని, అభ్యాసన సామర్థ్యాలు పెంచేలా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. బడికి రాని పిల్లల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రధానోపాధ్యాయులు వెలిశో జు బుచ్చి రాములు, పంజాల అశోక్, మౌనిక, పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు అవగాహన సదస్సు



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నాగరాణి ఆధ్వ ర్యంలో ఈ నెల10న నిర్వహించే జాతీయ నులిపురుగుల దినోత్సవం గురించి అంగన్వాడీ టీచర్స్‌కు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ నేషనల్ డివామింగ్ డే రోజున వైద్య సిబ్బంది తోపాటు అంగన్వాడీ టీచర్స్, అన్ని పాఠశాలలో ఉపాధ్యాయులు పాల్గొనాలన్నారు. మండలంలో 1నుండి19 సంవత్సరాల వరకు 5430 మంది పిల్లలకి డివోమింగ్ టాబ్లెట్స్ (ఆ ల్బెండజోల్ టాబ్లెట్స్) వేయనున్నట్లు తెలిపారు. 36 ప్రభుత్వ పాఠశాలలు ,26 అంగన్వాడి కేంద్రాలు, 5 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. ఈ సమా వేశంలో తహసీల్దార్ సునిత, డాక్టర్ నవత, ఎంపీడీవో హుస్సేన్, ఎంఈఓ కుమా రస్వామి, హెల్త్ సూపర్వైజర్ జమున, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, అంగన్వాడీ టీచర్స్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

స్వయం ఉపాధి భవిష్యత్తుకు పునాది

- ఎస్ఓ సురేష్‌బాబు, మేనేజర్ శ్రీనివాస్



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

స్వయం ఉపాధి భవిష్యత్తుకు పునాది లాంటిదని ఐటీడీఏ స్టాటస్టికల్ అధికారి(ఎస్ఓ) సురేష్‌బాబు, మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం మం డల కేంద్రంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో హసన్‌పర్తి ఎస్‌బీఐ ఆర్ఎస్ ఈటీఐ ఆధ్వర్యంలో గిరిజన మహిళలకు జూట్ బ్యాగుల శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు ఆ శిబిరాన్ని సందర్శించి మాట్లా డారు. ఐటీడీఏ ద్వారా వైటీసీ భవనం ఇవ్వడం జరిగిందని, ఎస్‌బీఐ ఆర్ఎస్ ఈటీఐ వారు భోజన వసతి, శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. 13 రోజుల పాటు ఈ శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేసి ఉపాధి కల్పించేందుకు కృషి చే స్తామన్నారు. 35మంది వరకు శిక్షణ పొందుతున్నారని తెలిపారు. కార్య క్రమంలో ఎస్‌బీఐ ఆర్ఎస్ఈటీఐ డైరెక్టర్ బాస రవి, ఫ్యాకల్టీ పరికి కిషోర్, ట్రైనర్ తౌడు, జేఆర్‌పీ భిక్షపతి, గిరిజన మహిళలు పాల్గొన్నారు.

35 ఏండ్ల పోరాట ఫలితం ఎస్సీ వర్గీకరణ

- కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పడిదల సాంబయ్య



నవతెలంగాణ-గోవిందరావుపేట

35 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మం డల అధ్యక్షులు పడిదల సాంబయ్య అన్నారు.గురువారం మండల కేంద్రంలోని బ స్టాండ్ ఆవరణ వద్ద ఇందిరమ్మ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గణపాక సుధాకర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రి సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సాంబయ్య పాల్గొని మా ట్లాడుతూ.. గత ఎన్నికల్లో ఎస్సి వర్గీకరణ చేస్తానని చెప్పిన బీజేపీ పార్టీ మాత్రం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇంకా ఎస్సి వర్గీకరణ చేయలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎస్సి వర్గీకరణ చేసిందని హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ ఇచ్చిన హామీని నిల బె ట్టుకోవాలని సూచించారు. ఎస్సీ సెల్ మండల నాయకులు పాల్గొన్నారు.

తాడిచెర్ల - భూపాలపల్లి రోడ్డు పనులు ప్రారంభించాలి

- మాజీ జెడ్పీటీసీ, మాజీ ఎంపీటీసీ



నవతెలంగాణ-మల్హర్‌రావు

తక్షణమే తాడిచెర్ల నుంచి కిషన్‌రావుపల్లి ఫారెస్ట్ మీదుగా భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని మాజీ జెడ్పీటీసీ గౌనె శ్రీనివాసరావు, తాడిచెర్ల మాజీ ఎంపీటీసీ రావుల కల్పన మొగిలి డిమాండ్ చేశారు. గురు వారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడా రు. తమ నాయకుడు మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధుకర్ మంథని టూ తాడిచర్ల రోడ్డు పూర్తి చేసి తాడిచర్ల-ఖమ్మంపల్లి మానేరుపై వంతెన నిర్మించి, తాడిచెర్ల టూ కిషన్‌రావుపల్లి వరకు రోడ్డు పూర్తి చేసి, ప్రజల సౌకర్యార్థం ఫారెస్ట్ అనుమతులు తీసుకొచ్చినట్లు తెలిపారు. గత ఎన్నికలలో ప్రస్తుత ఎమ్మెల్యే, మంత్రి, కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు తాడిచెర్ల టూ భూపాలపల్లి రోడ్డు పూర్తి చేస్తామని హామీ ఇచ్చి ప్రజలను నమ్మించి మోసగించారని అన్నారు. వారి ఓట్లతో గెలిచి 14నెలలు కావస్తున్నా ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే పుట్ట మధుకర్‌కు పేరు వస్తదనే దురుద్దేశంతో పనులు చేపట్టకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టకుంటే కాంగ్రెస్ పార్టీ అబ ద్ధపు వాగ్దానాలను ప్రజాక్షేత్రంలో ఎక్కడికక్కడ ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు జాగరి హరీష్, మండల మాజీ అధ్యక్షుడు తాజొద్దీన్, మాజీ సర్పంచ్ సుంకరి సత్తయ్య, నాయకులు అన్నమనేని మధుసూదన్‌రావు, నారా రమేశ్, మల్క రాజేశ్వర రావు, నార సమ్మయ్య, బోంతల రమేశ్, మల్క కిషన్, కామ శంకర్, తిక్క వినయ్ పాల్గొన్నారు.

కాటారంలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఇసుక లారీ ఢీకొని యువకునికి తీవ్ర గాయాలు
- బాధితుడికి న్యాయం చేయాలని ప్రజా సంఘాలు ఆందోళన





నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

కాటారం మండల కేంద్రంలో గురువారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్ర మాదంలో ఎర్రగుంట పల్లి గ్రామానికి చెందిన తోట రవి అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. అయ్యప్ప గుడి ముందు నుండి బైక్ పై వస్తున్న తోట రవిని వెనకాల వస్తున్న ఇసుక లారీ వేగంగా ఢీకొట్టడమే కాకుండా సుమారు కిలోమీటర్ మేర ఈడ్చు కెళ్ళింది. దాంతో రవి రెండుకాళ్ళు నుజ్జునుజ్జయ్యాయి. బాధితునికి న్యాయం చేసి, ఇసుక లారిపై చర్యలు తీసుకోవాలంటూ ప్రజా సంఘాల నాయకులు అక్కల బాపు యాదవ్, దెయ్యం పోచయ్య ఆధ్వర్యంలో సుమారుగా గంటపాటు ప్రధాన రోడ్డుపై ఆందోళన నిర్వహించి, రోడ్డుపై బైఠాయించారు. సంఘటన స్థలానికి కాటారం పోలీ సులు బాధితునికి న్యాయం జరిగేలా చూస్తామనడంతో ఆందోళన విరమించారు. చికిత్స కోసం క్షతగాత్రుడిని హన్మకొండ ఆస్పత్రికి తరలించారు.

ముఖ్యమంత్రిని కలిసిన బాలలక్ష్మి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కులగణన బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలు రంగు భాల లక్ష్మి ఆయన నివాసంలో గురువారం కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఆమె వెంట జనగామ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు లొక్కుంట్ల ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

హామీలు అమలు చేయకపోతే మరో ఉద్యమం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్



ఎన్నికల్లో అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ ఇబ్బడి ముబ్బడిగాహామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, అమలు చేయకపోతే మరో ఉద్యమం తప్పదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, మండల కార్యదర్శి గుండె బోయిన రాజు హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం వడ్లకొండ సుధాకర్ అధ్యక్షతన నిర్వహించగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాకసంక్షేమ పథకాల అమలులో మొండిచేయి చూపిస్తుందన్నారు. ఎటువంటి షరతులు లేకుండా ప్రతీ కుటుంబానికి రూ.2 లక్షల రుణమాఫీని చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద భూమి లేని ప్రతివ్యవసాయ కార్మిక కుటుంబానికి రూ.12 వేలు తక్షణమే ఇవ్వాలని అన్నారు. ఉపాధిహామీ పనులతో సంబంధం లేకుండా పథకాన్ని అమలు చేయాలన్నారు. హామీలు ఇవ్వడమే తప్ప అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రాబోయేకాలంలో ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఆందోళనా పోరాటాలు నిర్వహించనున్నట్లు స్పష్టంచేశారు.

ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్, యాతం సమ్మయ్య, నక్క యాకయ్య, రాపర్తి రజిత తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

నవతెలంగాణ-లింగాలఘణపురం



వాసవి క్లబ్ లింగాల గణపురం ఆర్యవైశ్య సంఘం లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్ ఆధ్వర్యంలో జనగామలో శ్రీ రాజ రాజేశ్వర డిగ్రీ కళాశాలలో వాసవి క్లబ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గోడిశాల శివరామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరా కార్యక్రమం ఏర్పాటు చేసి 50 యూనిట్ల వరకు అందించారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ ప్రెసిడెంట్ దారం అశోక్, ప్రధాన కార్యదర్శి దేవునూరి రమణ, కోశాధికారి గాదరి రమేష్, క్లబ్ సభ్యులు బెలిదే శ్రీధర్, బెలిద శ్రీనివాస్, దేవునూరి మహేష్, కటకంరమేష్, మెతుకు అనంత రాములు, కొడితల సంపత్, కొడితల శేఖర్, మెతుకు శ్రీనివాస్, మెతుకు అంజయ్య, గట్టు ప్రభాకర్, దారం రమేష్, మురికి రమేష్ మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మిత్రునికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-తరిగొప్పుల



మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన రెయిన్‌బో యూత్ సభ్యుడు పాకనాటి రాజేందర్ గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నా డు ఈవిషయంతోతెలుసుకున్న యూత్ సభ్యులు హైదరాబాద్‌లో తను నివాసం ఉంటున్న తమ మిత్రుని గురువారం రెయిన్బో యూత్ అసోసియేషన్స్ అధ్యక్షుడు భోగం అనూప్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు అందరూ పరామర్శించి రెయిన్బో యూత్ అసోసియేషన్ తరపున మిత్రునికి రూ.15వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు, మంచినీళ్ల రాజ్ కుమార్, సభ్యులు మంచినీళ్ల హరిప్రసాద్, అంకం రాజు, జొన్నగోని రవీందర్, గొరంతల రాజేంద్రప్రసాద్, అక్తర్, బండ రాజు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఉపకరణాల ఎంపిక శిబిరం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కలెక్టర్ ఆదేశానుసారం ఆలింకో హైదరాబాద్ సహకారంతో దివ్యాంగులకు, వయోవృద్ధులకు గురువారం కలెక్టరేట్ సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఎంపిక శిబిరానికి జనగామ రూరల్, మున్సిపాలిటీ, లింగాలఘణపురం,తరిగొప్పుల, నర్మెట, బచ్చన్నపేట మండలాల దివ్యాంగులు, వయోవృద్ధులు మొత్తం 80కి పైగా సహాయ ఉపకరణములు ఎంపిక శిబిరంలో దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటి వరకు జిల్లాలోని అన్ని మండలాల నుంచి 230కి పైగా సహాయ ఉపకరణములు ఎంపిక శిబిరంలో దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాసంక్షేమ అధికారి ఫ్లోరెన్స్, ఆలింకో కంపెనీ అధికారులు రష్మి రంజన్ శెట్టి, రాజబాబు, అభిషేక్, అఖిలేష్, సిడిపిఓ రమాదేవి, సీనియర్ అసిస్టెంట్ సంపత్‌కుమార్, ఫీల్డ్‌రెస్పాన్స్ అధికారి రాజు, సదానందం, సుధాకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం, ఎంపీ, ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-లింగాలఘణపురం



జనగామ జిల్లా కేంద్రం హైదరాబాద్ వరంగల్ రహదారి కళ్లెం కమాన్‌నుండి జీడికల్ వరకు డబల్ లైన్ బీటి రోడ్‌కు ఎంఆర్ఆర్ ద్వారా రూ.8 కోట్ల నిధులను మంజూరిచేయడంతో కళ్లెం గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం సిఎం రేవంత్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో తాటిపాముల రమేష్, మబ్బురమేష్, మార్పు శ్రీనివాస్ రెడ్డి, కొల్లూరి మల్లయ్య తిప్పారపు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

లక్కమారికాపులు ఐక్యమత్యంతో ముందుకు సాగాలి

నవతెలంగాణ-పాలకుర్తి

లక్కమారి కాపులు ఐక్యమత్యంతో ముందుకు సాగి రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి చెందాలని లక్కమారి కాపుల సంఘం జిల్లా అధ్యక్షుడు పొన్నాల శేఖర్ రెడ్డి లక్కమారికాపులకు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన లక్కమారి కాపుల సంఘం సమావేశానికి లక్కమారి కాపుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, తొర్రూరు సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి, ఐలమ్మ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షుడు అనుముల కుమార్‌రెడ్డిలతో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గోనె దామోదర్‌రెడ్డి, జిల్లా నాయకులు ముస్కు రాంబాబు, గోనె మహేందర్ రెడ్డి, వెల్ది సంపత్, రాజిరెడ్డి, సింగిరెడ్డి సత్తిరెడ్డి, కడుదుల ప్రభాకర్ పాల్గొన్నారు.

లక్కమారి కాపు సంఘం మండల అధ్యక్షునిగా సత్తిరెడ్డి

లక్కమారి కాపు సంఘం మండల అధ్యక్షుడిగా మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన సింగిరెడ్డి సత్తిరెడ్డి, ఉపాధ్యక్షునిగా బక్కం కొమురెల్లి, ముస్కు ఇంద్రారెడ్డి, పొన్నాల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా పాలకుర్తి గ్రామానికి చెందిన అనుముల ఎల్లారెడ్డి, సహాయ కార్యదర్శులుగా ముస్కు కొమురెల్లి, గోనె సోమన్న, గొట్టుకుల సోమనాదం, కోశాధికారిగా ముస్కు ఇంద్రారెడ్డి తో పటు కార్యవర్గ సభ్యులుగా గోనె సత్యనారాయణ, సోమల్లు, అనుముల మహేందర్, అనుముల సోమల్లు, ముస్కు అశోక్‌లు ఎన్నికయ్యారు.

యూత్ మండల అధ్యక్షునిగా ప్రభాకర్

లక్కమారి కాపు సంఘం మండల యూత్ అధ్యక్షునిగా మండలంలోని తొర్రూరు గ్రామానికి చెందిన కడుదురి ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శిగా ధర్మేపల్లి గ్రామానికి చెందిన గోనే రాజు కుమార్ ను ఎన్నుకున్నారు.



అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్

నవతెలంగాణ-జనగామ



బాణాపురం బైపాస్ రోడ్డు పై అండర్ ప్రాస్ బ్రిడ్జిని నిర్మించకపోతే ఉద్యమాలను మరింత ఉదతం చేస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్ తెలిపారు. స్థానిక బాణాపురం వద్ద అందరు ప్రాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 14వ రోజు గుడ్ల శేఖర్ ప్రారంభించారు. ఈ దీక్షలో గురిజాల లక్ష్మీనరసింహారెడ్డి, శాఖాకార్యదర్శులు రాగలఅంజయ్య, గుండెమల్లేష్, షాడో ప్రసాద్, పసులాది ఎల్లమ్మ, మారబోయిన లక్ష్మి, గిద్దెల స్వప్న, ధరావత్ గంగమ్మ తదితరులు కూర్చున్నారు. ఈ సందర్భంగా బొట్ల శేఖర్ మాట్లాడుతూ ఈ రోడ్డు ద్వారా అనేక గ్రామాలకు చెందిన ప్రజలు నిరంతరం జనగామ పట్టణానికి వస్తూ ఉంటారన్నారు. అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించకపోతే అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ దిశగా అధికారులు కలెక్టర్ ప్రజాప్రతినిధులు స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు బూడిది ప్రశాంత్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు తోటి దేవతనం, జిల్లా నాయకులు మబ్బు ఉప్పలయ్య, యాదగిరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'రైతు భరోసా'కు అన్నదాతల ఎదురుచూపు

- జిల్లాలో 12 గ్రామాల రైతులకే అందిన భరోసా
- జిల్లాలో 24,955 ఎకరాలు సాగుచేయని భూమి
- అర్హులైన రైతులందరికీ అందించాలి : రైతు సంఘం నాయకుల డిమాండ్



నవతెలంగాణ-జనగామ

రైతులు గత సంవత్సరం కాలంగా 'రైతుభరోసా' కోసం ఎదురుచూస్తున్నారు. ఎన్నికలకోడ్ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం దాటవేసే ధోరణి వ్యవహరిస్తుంది. ఇప్పటికీ రెండుపంటలకు డబ్బులు వేయాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తుంది. స్థానిక ఎన్నికల ప్రయోజనాల కోసం జనవరి 26న రైతుఖాతాలో రై తు భరోసా డబ్బులు వేస్తామని ప్రకటించింది. కానీ జిల్లాలో మండలానికి ఒక ఊరిలో రైతులకు డబ్బులువేసి చేతులు దులుపుకుంది. రైతుభరోసా డబ్బులు ఎప్పుడు వస్తాయి అని రైతులు ఎదురు చూస్తున్నారు.

అయోమయంలో రైతులు.....

సాగుభూమికి మాత్రమే రైతుభరోసా అందిస్తామని, కొండలు, గుట్టలు, సాగుచేయని భూములకు రైతుభరోసా అందించమని ప్రభుత్వం ప్రకటించింది. అందుకోసం అధికారులు సర్వేలు నిర్వహించారు. అధికారులు ఇష్టానుసారంగా తప్పులు తడకగా నిర్వహించే సర్వేల్లో తమ అర్హత కోల్పోయి డబ్బులు వస్తాయో లేదోననే అయోమయంలో రైతులుఉన్నారు. సాగుకు యోగ్యమైన భూమి లెక్కలు వ్యవసాయశాఖ ఒకరకంగా రెవెన్యూశాఖ మరోరకంగా ప్రకటించడంతో రైతులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం అర్హత జాబితాను ప్రకటించకపోవడంతో రైతు భరోసా తమకు వస్తుందో లేదా అనే అయోమయ పరిస్థితిలో రైతులు ఉన్నారు.

జిల్లాలో 24,955 ఎకరాలు సాగు చేయని భూమి

జిల్లాలో 2495 ఎకరాల విస్తీర్ణం సాగుకు యోగ్యం కానిదని వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించారు. కానీ గత వారం రోజుల క్రితం రెవెన్యూ శాఖ అధికారులు ప్రకటించిన దాని ప్రకారం ఎనిమిది వేల ఎకరాలు మాత్రమే సాగుకు యోగ్యం కానిది. దీనితో సర్వే అధికారుల సర్వే తప్పులతడకగా ఉండే అవకాశం ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. వాస్తవంగా జిల్లాలో 412252.30 ఎకరాల భూమి ఉంది. ఇందులో వ్యవసాయ శాఖ 2024 లెక్కల ప్రకారం 379128 ఎకరాలు సాగుకు యోగ్యమైనదిగా గుర్తించినట్లు గుర్తించారు. మిగిలిన 33124.32 ఎకరాలలో సాగుకు యోగ్యం కానీ ప్రైవేటు ప్రభుత్వ భూములు ఉన్నట్లుగా తేల్చినట్లుగా తెలుస్తుంది.

12292 మందికి అందిన భరోసా....

జనవరి 26న రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వ పథకాల అమలు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేశారు. ఆదేరోజు 26454 ఎకరాలకు గాను 12292 మంది రైతులకు వారి ఖాతాలో రైతుభరోసా డబ్బులు జమయ్యాయి.

196360 మంది రైతులు రైతు భరోసా తర్వాత ఎంపిక...

జిల్లాలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 196360 మంది రైతులు రైతు భరోసా పథకానికి ఎంపిక చేసినట్లుగా తెలుస్తుంది. జిల్లాలో 196360 మంది రైతులు 2,274,772,552 ఎకరాల భూమి సాగులో ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించారు. ఇందులో ఇప్పటివరకు 352671 ఎకరాలకు రైతు భరోసా అందింది. మిగిలిన రైతులందరూ రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారు.

ఎన్నికల ఎత్తుగడ.. అర్హులైన రైతులందరికీ ఇవ్వాలి : రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మోకు కనకా రెడ్డి

ఎన్నికల ఎత్తుగడలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం దశలవారీగా అందించేందుకు ప్రయత్నిస్తుంది. ఇప్పటికే రెండు పంటలకు అందించవలసిన రైతు భరోసా ఒక్క పంటకు కూడా సరిగా అందించలేదు.

జిల్లాలో అర్హులైన రైతులందరినీ గుర్తించి వెంటనే వారికి రైతు భరోసా డబ్బులు వారి వారి బ్యాంకు ఖాతాలో జమ చేయాలి.

మంచుప్పుల దళితులకు న్యాయం చేయండి

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి మండలంలోని మంచుప్పుల దళితులకు న్యాయం చేసేందుకు సత్వర చర్యలు చేపట్టాలని సాధిక్ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది సాదిక్ అలీ ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలను కోరారు. గురువారం ఢిల్లీలో భారత్ జోడో జాతీయ కన్వీనర్ యోగేంద్రయాదవ్‌ను కలిసి మంచుప్పుల గ్రామ దళితుల సమస్యలను వివరించారు. గత ప్రభుత్వం దళితులను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో మంచుప్పుల దళితులకు న్యాయంచేస్తామని భరోసా ఇచ్చారని వివరించారు. న్యాయం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని దళితులను విస్మరిస్తుందని వివరించారు. సాదిక్‌అలీ విజ్ఞప్తిని స్పందించిన యోగేంద్ర యాదవ్ మంచుప్పుల దళితులతో పాటు రాష్ట్రంలోని దళితులకు న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తామని, ఈ విషయాన్ని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు.

స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

నవతెలంగాణ-దేవరుప్పుల



త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని కాంగ్రెస్ మండల నాయకులు బోనగిరి యాకస్వామి పిలుపునిచ్చారు. మండలంలోని ధర్మపురం, మాధపురం గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ముఖ్య సమావేశం మాధపురం గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని,కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీరెడ్డిల నాయకత్వాన్ని బలపరచాలని,కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు భూక్య సజ్జన్, నాయకులు దావెర అనిల్ కుమార్, దౌపాటి రవి, భూక్యా భాస్కర్, భూక్యా మహేందర్, గుగులోతు నరేందర్, దౌపాటి నరసింహ, సంఘీకుమార్, శ్రీనివాసచారి, కొంగరి ఉమేష్, గనుపాక ప్రదీప్, కొంగర గిరిబాబు, చిలుకాని కొమురయ్య, పంజాల శ్రీధర్, చిలుకాని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అర్చక, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- రాష్ట్ర అర్చక, ఉద్యోగుల జేఏసీ కన్వీనర్ డీవీఆర్.శర్మ

నవతెలంగాణ-పాలకుర్తి



దేవాదాయ, ధర్మాదాయ శాఖలో పనిచేస్తున్న అర్చక ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అర్చక, ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డివిఆర్ శర్మ దేవాదాయశాఖ కమిషనర్ ను కోరారు. గురువారం అర్చక, ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ తో కలిసి దేవాలయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శైలజ రామయ్యర్, అడిషనల్ కమిషనర్ కూరాకుల జ్యోతి, డిప్యూటీ కమిషనర్ కష్ణ ప్రసాద్ లను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డివిఆర్ శర్మ మాట్లాడుతూ దేవాలయాల్లో పని చేస్తున్న అర్చక ఉద్యోగులకు ప్రతి నెల వేతనాలను సకాలంలో చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. హెల్త్ ఇన్సూరెన్స్, గ్రాట్యుటీ, పెన్షన్ ఇవ్వాలని అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేవాలయాలకు నూతనంగా పోస్టులు మంజూరు చేయాలని కోరారు.అర్చక ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు త్వరలో సమావేశాన్ని ఏర్పాటు చేసి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఅర్చక జేఏసీబాధ్యులు కష్ణమాచార్యులు, రవీందర్‌చార్యులు, సత్యనారాయణ శర్మ చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-దేవరుప్పుల



మండలంలోని సింగరాజుపల్లికి చెందిన వీఆర్ఏ తాళ్లపల్లి ఉదయ్ అదే గ్రామంలో బుధవారం జరిగిన ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాం రెడ్డి గురువారం ఉదయ్ భౌతికదేహానికి పూల మాల వేసి, వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.25వేల ఆర్థిక సాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మేకపోతుల నరసింహ గౌడ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గడ్డంరాజు, ఏఎంసీ డైరెక్టర్ కుతాటి నరసింహులు, మండల యూత్ నాయకుడు బానోత్ నవీన్ నాయక్,మండల నాయకులు కత్తుల విజయ్ కుమార్ రెడ్డి,సోమిరెడ్డి,అన్నారపు స్వరూపా యాదగిరి, నోముల వీరన్న, మేడరాజు, మాజీ సర్పంచులు గోపాల్ దాస్ మల్లేష్, రచ్చ ఎల్లప్ప, కొమ్ము రాములు, దాసగాని బిక్షపతి, వడ్లకొండ పద్మగౌడ్, మేకపోతుల రవీందర్ గౌడ్, రాపాక రమేష్, రోషాలు, యాదగిరి, మేడ రాములు, మేడ స్వామి తదితరులున్నారు.

చేనేత కార్మికుల భూమికి హద్దులు నిర్ణయించాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-జనగామ


జనగామ పట్టణంలోని హైదరాబాదు రోడ్డుకు ఏకశిలా పార్కు ఎదురుగా ఉన్న చేనేత కార్మికుల నివాస స్థలాల భూమిని సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిదగోపి మాట్లాడుతూ జనగామ పట్టణంలో 326/2,328,329 సర్వేనెంబర్‌లో 4-30 ఎకరాల విస్తీర్ణం భూమిని జనగామ పట్టణానికి చెందిన చేనేత కార్మికులు 1994లో కొనుగోలు చేసి ఆ భూమిని ప్రభుత్వానికి అప్పగించగా తిరిగి 132 మందికి లేఔట్ ప్రకారం ప్లాన్‌వేసి 120చదరపు గజాల స్థలం చొప్పున పట్టాసర్టిఫికెట్లు ఇచ్చారన్నారు. కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు హద్దులు చెరిపివేసి ప్లాట్ల లేఅవుట్‌ను కుదించి సుమారు 2.20 ఎకరాల్లో పేదల ఇళ్ల స్థలాలను 68గజాలకు కుదించి మరో అనధికారిక లేఅవుట్‌మ్యాప్ తయారు చేయించారన్నారు. ఇందులో సుమారు 2 ఎకరాలకు పైగా భూమిని కబ్జాచేసి అమ్ముకున్నారు అని తెలిపారు. మరోపక్క జనగామ పట్టణంలోని హైదరాబాదు రోడ్డులోని ఎన్‌హెచ్ 163నుండి పసరమడ్ల స్టేజి వరకు నిర్మాణమవుతున్న బైపాస్‌రోడ్డులో పేదల ఇండ్ల స్థలాల నుండి రోడ్డు పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ విషయంపై తక్షణమే జిల్లా కలెక్టర్ విచారణ జరిపించి ప్రభుత్వం వేసిన లేఔట్ మ్యాపు ప్రకారంగా 4-30 గుంటల భూమికి తిరిగి హద్దులు నిర్ణయించాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేనేత కార్మికులు నిరసన తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎండి.దస్తగిరి, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం తదితరులు పాల్గొన్నారు.

సోమన్న ఆలయ చైర్మన్ ఆశావాహులకు తప్పని నిరాశ

- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ తో కమిటీ ఏర్పాటుకు బ్రేక్
- మహాశివరాత్రి ఉత్సవాలకు ఉత్సాహ కమిటీ లేనట్లేనా
- ఉత్సవాలు సమీపిస్తున్న అందుబాటులో లేని అధికారులు
- నేటికీ ఏర్పాటు చేయని సమన్వయ సమావేశాలు
- ఏర్పాట్లపై దృష్టిసారించని వైనం



నవతెలంగాణ-పాలకుర్తి

శివ కేశవులకు నిలయంగా ఉన్న ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయచైర్మన్ ఆశావాహులకు నిరాశే మిగిలింది. మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసే ఆలయకమిటీ చైర్మన్ పీఠాన్ని దక్కించుకునేందుకు పదిమంది ఆశావాహులు పోటీపడ్డారు. నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నియమావళిని ప్రకటించడంతో ఆలయ చైర్మన్ ఆశావాహుల్లో నిరాశ చోటు చేసుకుంది. గత ఏడాది జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉత్సాహ కమిటీని ఏర్పాటు చేసి ఉత్సవాలను పూర్తి చేశారు. ఈ ఏడాది జరిగే మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి 25 నుండి మార్చి1 వరకు జరిగే ఉత్సవాలను విజయవంతం చేయడంతోపాటు ఆలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలనే దఢ సంకల్పంతో చైర్మన్ పీఠం పట్ల ఆశావాహుల్లో ఆశలు ఊపందుకున్నాయి.

ఆలయ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, పోగు శ్రీనివాస్, చిలువేరు కష్ణమూర్తి, గంగు కష్ణమూర్తి, నలమాస రమేష్ గౌడ్, పెనుగొండ రమేష్, భైరుభార్గవ్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, కోడూరు మురళీధర్‌రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. 9 మందితో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణను దేవస్థాన కమిటీ చైర్మన్‌గా నియమించేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రత్యేకంగా సత్యనారాయణ పేరును పరిశీలించినట్లు సమాచారం. పదిమంది ఆశావాహుల్లో ఇద్దరు మాత్రమే నువ్వా నేనా అనే పట్టుదలతో అధిష్టానంపై ఒత్తిడి తీసుకు వస్తున్నారని తెలిసింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వెలువడడంతో ఆశావాహుల్లో ఆందోళన మొదలైంది. కమిటీ ఏర్పాటుకు బ్రేక్‌పడింది. ఆలయానికి పూర్తిస్థాయి కమిటీ నియమించేందుకు రెండుపర్యాయాలు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ నోటిఫికేషన్ జారీచేసింది. రెండుపర్యాయాలు నోటిఫికేషన్లు జారీ చేసినప్పటికీ కమిటీ ఏర్పాటుపై దృష్టి పెట్టకపోవడం శోచనీయం. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్ల ఉత్సవాలకు ఉత్సాహ కమిటీ లేనట్లేనా అనే చర్చ జరుగుతుంది.

మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా బ్రహ్మోత్సవాలు సమీపిస్తుండడంతో ఆలయ ఏర్పాట్లపట్ల అధికారులు అందుబాటులో ఉండకపోవడం, అభివద్ధి పనుల పట్ల పర్యవేక్షణలోపిస్తుందనే విమర్శలున్నాయి. ఆలయానికి ఇన్చార్జి కార్యనిర్వహణ అధికారి ఉండటంతో సమయపాలన పాటించకపోవడంతోపాటు ఉత్సవాల ఏర్పాట్లు నత్తనడకన సాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

పూర్తిస్థాయి కార్యనిర్వహణ అధికారి లేకపోవడంతో ఆలయ అభివద్ధి కుంటుపడుతుందనే చర్చ జరుగుతుంది. ఆలయ అధికారి అందుబాటులో లేకపోవడం వల్ల ఆలయ సిబ్బందితోపాటు అర్చకులు నిరాశ నిస్పాహలకు లోనవుతున్నారనే సమాచారం. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సమీపిస్తున్న తరుణంలో అందుబాటులో ఉంటూ పనులను పర్యవేక్షించాల్సిన కార్య నిర్వహణ అధికారి 10 నుండి 20 రోజులకు ఒకసారి ఆలయానికి రావడంతో ఉత్సవాల ఏర్పాట్లలో పురోగతి కనిపించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా నిత్యం ఏర్పాట్లను పరిశీలించేందుకు ప్రత్యేకఅధికారిని నియమించి బ్రహ్మోత్సవాల విజయవంతాని కి కృషి చేయాలని భక్తులు కోరుతున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకుఆలయ అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉన్నది.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ నెలరోజుల ముందు నుండే వాల్ పోస్టర్ల ద్వారా ప్రచారం నిర్వహించి ఆలయ అభివృద్ధిలో భాగస్వాములయ్యే దాతలతో పాటు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఆహ్వానా లు నేటికీ అందకపోవడం శోచనీయం. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖలతో కలిసి కోఆర్డినేషన్ సమావేశాన్ని ఏర్పాటు చేయాల్సి ఉండగా నేటికీ ఎలాంటి సమావేశాలు నిర్వహించలేదని విమర్శలు ఉన్నాయి. అన్ని శాఖల సమన్వయంతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించాల్సి ఉండగా బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. సమన్వయలోపంతో ఆలయానికి వచ్చే భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా లక్షలాదిమంది భక్తులు బ్రహ్మోత్సవాలకు హాజరవుతారు. భక్తులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికను తయారు చేయాల్సిన అవసరం ఉన్నది.

బ్రహ్మోత్సవాల విజయవంతానికి అన్నిశాఖలఅధికారులతో కోఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేయడంతోపాటు సమన్వయం చేసేందుకు జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష

నవతెలంగాణ-జఫర్‌గడ్

డీటీఎఫ్, అవోపాల సంయుక్తంగా ఈనెల 9న పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభాపరీక్షను నిర్వహిస్తున్నట్లు డీటీఎఫ్ మండలశాఖ అధ్యక్షులు సురేష్, అవోపా నాయకులు బెలిదె పూర్ణచందర్, రాజ్ కుమార్‌లు తెలిపారు. మండలంలోని ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు గణితం, భౌతిక, రసాయన శాస్త్రంలతో పాటు బయోలాజికల్ సైన్స్ లో ఆబ్జెక్టివ్ తరహాలో పరీక్షను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

ఈ సమావేశంలో ఉపాధ్యాయులు వెంకటపతి, వేణు, శ్రీకాంత్,వేణుగోపాల్, బాల ప్రతాప్‌రెడ్డి, సాయికుమార్, రాథోడ్, మెడికల్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ సమస్యల పరిష్కారానికే పొలంబాట

- విద్యుత్ శాఖ డిఈ విజయ్

నవతెలంగాణ-ఇనుగుర్తి

విద్యుత్ ప్రమాదాల పట్ల పాటించాల్సిన జాగ్రత్తలు తెలియజేయడంతో పాటు రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకే తమ శాఖ అధికారులు, ఉద్యోగులతో పొలం బాట కార్యక్రమం నిర్వహించినట్లు విద్యుత్ శాఖ డీఈ విజయ్ తెలిపారు. మండల కేంద్రంలో గురువారం డి ఈ విజయ్ రైతులకు గ్రామానికి చెందిన సుంకరి శివ వ్యవసాయ క్షేత్రంలో రైతులకు పలు సూచనలు ఇచ్చారు. విద్యుత్ ప్రమాదాలు జరగడం ఆందోళన కలిగిస్తోందని , భద్రత చర్యల్లో నిర్లక్ష్యం, అవగాహన లోపంతోనే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. గృహాల్లో నాణ్యమైన వైరింగ్ లేకపోవడం, నాసిరకమైన పరికరాలు వాడడం, రైతులు వ్యవసాయ మోటార్ల స్టార్టర్ల వద్ద భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించకపోవడం వంటి కారణాలతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామంలో వేలాడుతున్న విద్యుత్ తీగలు, ఒరిగిపోయిన స్తంభాలను మారుస్తున్నామని, ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో డిఈ. ప్రశాంత్, ఏఈ. రాజు, ఏఎల్ఎం అంబేద్కర్ విద్యుత్ సిబ్బంది దేవులపల్లి యాకన్న, మాలోత్ రమేష్, శంకర్ రైతులు గంజి యాకూబ్ రెడ్డి, సుంకరి రజిని, దుంపల రాజయ్య, ముసుకు మహేందర్, కడుదుల మల్లయ్య, మహేష్, చంద్రు, ఐలయ్య జన్నయ్య, నరేష్ పాల్గొన్నారు.



అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

- ఎస్సై మురళీధర్ రాజ్

నవతెలంగాణ-ఇనుగుర్తి

గ్రామస్థాయిలో శాంతి భద్రతలను భంగం కలిగించే వ్యక్తులు, పాత నేరస్తులు, అనుమానిత వ్యక్తులు కదలికలు, మద్యం, గంజాయి, నాటు సారా క్రమ విక్రయాలు, వినియోగం, క్రైమ్ ప్రదేశాలు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ సమాచారాన్ని అందించాలని కేసముద్రం ఎస్సై మురళీధర్‌రాజ్ సూచించారు. గురువారం మండలంలోని కోమటిపల్లి గ్రామ ప్రధాన కూడలిలో ఎస్సై మురళీధర్‌రాజ్ ప్రజలతో మమేకమై ముఖాముఖి నిర్వహించారు. గ్రామాలలో రోజురోజుకు పెరుగుతున్న అక్రమాలపై గ్రామాల్లో అల్లర్లు సృష్టించే వ్యక్తులు వివరాలను ముందస్తుగా గుర్తించి సంబంధిత పోలీసు అధికారులకు తెలపాలని పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, నేరాల నియంత్రణ కృషి చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాల నిర్వహణపై సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.పాఠశాల కళాశాల విద్యార్థులకు గంజాయి అమ్మే వ్యక్తులను గుర్తించాలన్నారు. ప్రస్తుత కాలంలో జరుగుతున్న ఆన్లైన్ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేటట్లు అవగాహన చేయించాలని సూచించారు. సైబర్ నేరాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన సూచనలను అందించారు. 1930 టోల్ ఫ్రీ నెంబర్ పబ్లిసిటీ చేసి సైబర్ నేరాలు ఫిర్యాదు చేసేలా ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధికారులు పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మిర్చి కూలీ పనుల కోసం వచ్చి మృత్యువాత

నవతెలంగాణ-మరిపెడ

మిర్చి కూలీ పనుల కోసం వచ్చి ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మధ్యప్రదేశ్ రాష్ట్ర వాసి నితేష్ (19) మతి చెందాడు.ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఉల్లెపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని లూనావత్‌తండా గ్రామ శివారులో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మధ్యప్రదేశ్ రాష్ట్రం కాన్పడా జిల్లా భగ్వాన్‌పుర



గ్రామానికి చెందిన 20కుటుంబాలు మిర్చి ఏరడానికి కూలీలుగా ఇటీవల తెలంగాణకు వసల వచ్చారు. ఈ క్రమంలో లూనావత్ తండ పరిధిలో మిర్చి ఏరడానికి తండా శివారులోకి బుధవారం చేరుకొని అక్కడ శివారు ప్రాంతంలో డేరాలు ఏర్పాటు చేసుకున్నారు. గురువారం తెల్లవారు జామున బహిర్భుమికి వెళ్లిన నితేష్ ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. సంఘటన స్థలానికి మరిపెడ పోలీసులు చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించారు.



డిజిటల్ పంటల నమోదు కార్యక్రమం పరిశీలన

సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు

నవతెలంగాణ-నెల్లికుదురు

గ్రామాలలో వ్యవసాయ అధికారులు డిజిటల్ పంటల నమోదు చేసే కార్యక్రమాన్ని పరిశీలించినట్లు వ్యవసాయ శాఖ జిల్లా సహాయ సంచాలకులు శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని ఆలేరు క్లస్టర్ పరిధిలో ఏఈఓ మణికంఠ నిర్వహిస్తున్న నమోదు కార్యక్రమాన్ని గురువారం మండల వ్యవసాయ అధికారి షేక్ యాస్మిన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 25వ సంవత్సరం రబీ డిజిటల్ క్రాప్ నమోదులో భాగంగా సంబంధిత రైతుల నుంచి సేకరించిన పంటల నమోదును హెూటల్లో వివరాలను వెంటవెంటనే ఆన్లైన్ చేయాలని తెలిపారు. క్రాప్ నమోదు కార్యక్రమాన్ని తొందరగా పూర్తి చేయాలని అన్నారు. మండల వ్యవసాయ అధికారి యాస్మిన్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ అధికారుల సలహా సూచనల మేరకు తక్కువ పెట్టు ఎక్కువ దిగుబడి పొందేలా వ్యవసాయ అధికారులు సంప్రదించాలని అన్నారు.పంటలపై ఎలాంటి సమస్య ఉన్న సమందిత ఏఈఓలను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి షేక్ యాస్మిన్ ఏఈఓల మణికంఠ రైతులు పాల్గొన్నారు.



ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సభ్యులుగా కలిగి ఉండి 59 సంవత్సరాల లోపు చనిపోయిన వారికి గ్రూప్ ఇన్సూరెన్స్ క్రింద బాధిత కుటుంబానికి మంజూ రైన రూ.50వేల చెక్కును గురువారం సొసైటీ చైర్మన్ మూల మధుకం`రెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు అంద`జేశారు. బయ్యారం గ్రామపంచాయతీకి చెందిన కుంజ రాజబాబు ఇటీవల మృతి చెందడంతో భార్య కుంజ భాయమ్మకి సొసైటీ ఆవరణలో చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, సంఘం సీఈఓ, సంఘ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని గూడూరు, మచ్చర్ల, అప్పరాజుపల్లి గ్రామాలలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల గురువారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు.ఈ తనిఖీలో భాగంగా ఎరువుల దుకాణ యజమానులతో మాట్లాడుతూ స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారి దగ్గరికి వెళ్లి అప్డేట్ చేయించాలని, ఎరువులను ఈపాస్ మిషన్ ద్వారానే విక్రయించాలని షాప్ డీలర్లకు సూచించారు. మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో డిజిటల్ క్రాఫ్ సర్వేను పర్యవేక్షించారు .హైదరాబాదులో కిసాన్ అగ్రి షో ఫిబ్రవరి 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు ఉందని, కావున



ఆసక్తిగల రైతులు ఎవరైనా పాల్గొనవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంట గుడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ ,వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేకం..కార్పొరేట్ల అనుకూలం కేంద్ర బడ్జెట్

ఉక్కు పరిశ్రమ సాధించేందుకు పోరాటం

విభజన హామీల ఊసే లేదు

తెలంగాణకు తీరని అన్యాయం

ప్రజా సంక్షేమ నిధులలో కోత

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేకంగా, కార్పొరేట్ అనుకూలంగా ఉందని, దీంతో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య అన్నారు. గురువారం మహబూబాబాద్‌లోని పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో తెలంగాణ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు సదస్సు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన 50లక్షల60వేలకోట్ల బడ్జెట్ కేంద్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలకు కోత విధించిందని ఆవేదన వ్యక్తం చేశారు.పేదలు, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసే కూరగాయలు, పప్పులు, పండ్లు, పసుపు, ఉప్పు, నూనె, కారం, నిత్యవసరాలు పన్నులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ విడిపోయే క్రమంలో వెనుకబడిన తెలంగాణ అభివద్ధికి ఇచ్చిన విభజన హామీలను అమలు చేయడంలో కేంద్ర బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. విభజన హామీలైన బయ్యారం ఒక పరిశ్రమ ఏర్పాటు అతీగతి లేదన్నారు. గిరిజన యూనివర్సిటీకి, నిధులు



కేటాయించలేదని అన్నారు. కెసిఆర్ అధికారంలో ఉన్న 2014 నుంచి 2024 వరకు బయ్యారం ఉక్కు పరిశ్రమను నినాదంగా వాడుకొని ఓట్లు సంపాదించుకుని అధికారంలోకి వచ్చాడని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సింగరేణి పరిశ్రమ భాగస్వామ్యంతో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని బైలాడీలా నుంచి బయ్యారం వరకు 150 కిలోమీటర్లు రైల్వే లైన్ వేసి ఉక్కు సహజ మట్టిని తీసుకుని వచ్చి ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని కేసీఆర్, కేటీఆర్ హామీ ఇచ్చారని, దానిని విస్మరించారని విమర్శించారు. టిఆర్ఎస్ ఇచ్చిన అబద్దపు హామీలతోనే ప్రజలు గుణపాఠం చెప్పారని అన్నారు. రాబోయే కేంద్ర బడ్జెట్ రీజియన్ సమావేశంలో కాంగ్రెస్‌కు చెందిన వరంగల్, ఎంపీలు నిధులు కేటాయించడానికి కషి చేయాలని కోరారు.రాబోయే కాలంలో బయ్యారం ఉక్కు పరిశ్రమ కోసం సిపిఎం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ సదస్సులో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సుర్జపు సోమయ్య, గునిగంటి రాజన్న, శెట్టి వెంకన్న, అల్వాల వీరన్న, కందునూరి శ్రీనివాస్, కుంట ఉపేందర్ లు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

నవతెలంగాణ-మహబూబాబాద్

బాలికలు చదువుతో పాటు క్రీడా, సామాజిక అంశాలు, ఆర్థిక అభివృద్ధి, స్వయం రక్షణలో ముందుండాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. జాతీయ బాలిక దినోత్సవం-25, సందర్భంగా గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో స్త్రీ, శిశు, సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధుల, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సమాజంలో బాల బాలికలు సమానమని, బాలికలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని బేటి బచావో బేటి పడావో నినాదంతో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ..బాలికలు అన్ని వేళలా అప్రమత్తంగా ఉండాలన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని, సాధన కొరకు కృషి చేయాలని, అధికారులంతా బాలికల అభ్యున్నతకి తోడ్పాటునందించాలని సూచించారు. బాలికలో ఉన్న ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించాలన్నారు. కౌమార దశలో ఉన్న ఆడపిల్లలకు సరైన దిశానిర్దేశం చేస్తూ బావిభారత పౌరులుగా తీర్చిద్దేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో విజయాలు సాధించాలని కోరారు.జిల్లాలో బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా,



భిక్షాటన, అత్యాచారాలు, భ్రూణ హత్యలు,బాల కార్మిక నిర్మూలన, వేధింపులు, అక్రమ దత్తత నిర్మూలించి, బాలికల అభివద్ధికి సమిష్టిగా కషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిడబ్ల్యుసి చైర్పర్సన్ జి. నాగవాణి, డిఇఓ రవీందర్‌రెడ్డి, జిల్లా వైద్య అధికారి డాక్టర్ మురళీధర్, డిఆర్‌డిఓ మధుసూదన రాజు, సి డబ్ల్యూ సి మెంబర్స్ డేవిడ్, అశోక్ కుమార్, డిడబ్ల్యుఓ ధనమ్మ తదితరులు జాతీయ బాలిక దినోత్సవం గురించి మాట్లాడారు. అంతకు ముందు బాలికలు మహిళా బాలికా సంరక్షణ పై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ క్రీడా పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన బాలికలను అభినందించారు. కార్యక్రమంలో సిడిపిఓలు నిలోఫర్, శిరీష, ఎల్లమ్మ, రాజ్యలక్ష్మి, లక్ష్మి, కమల, విజయలక్ష్మి, ఇందిరమ్మ, సఖి సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

టీపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి టిపిటి ఎఫ్, ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల మద్దతుతో పోటీ చేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. టీఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్ ఉమ్మడి సమన్వయ సమావేశం టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏ మురళీకష్ణ అధ్యక్షతన టిపిటిఎఫ్ భవన్‌లో గురువారం జరిగిన ఉమ్మడి సమావేశంలో ముఖ్య అతిథిగా మైస శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కావాలన్నా, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించబడాలన్నా ఇప్పటివరకు సాధించుకున్న హక్కులను పరిరక్షించుకోవాలన్నా రాజీలేని పోరాటపటిమ కలిగిన ఉద్యమ నాయకులు ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మరోమారు ఎమ్మెల్సీగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రకటించాలని, పిఆర్సి నివేదిక తెప్పించుకొని పిఆర్‌సిని అమలు చేయాలని, ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నిటిని క్లియర్ చేయాలని, మోడల్ స్కూల్ గురుకుల ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు చెల్లించి ఆరోగ్య కార్డులిచ్చి నగదురహిత



వైద్యం అందించాలని కోరారు. కారుణ్య నియామకాలు చేపట్టాలని, కేజీబీవీ ఉపాధ్యాయ ఉద్యోగులకు మినిమం బేసిక్ పే వర్తింపచేయాలని, కేర్ టేకర్లను నియమించాలని తదితర ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కవిత, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, కేజీబీవీ రాష్ట్ర కోశాధికారి ఎం మంజుల, జిల్లా ఉపాధ్యక్షులు నామ వెంకటేశ్వర్లు, టిపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించాలి

డీఎం అండ్‌హెచ్ ఓ గుండాల మురళీధర్

నవతెలంగాణ-మహబూబాబాద్

రెండు వారాలుగా దగ్గు ఉంటే వెంటనే వారికి పరీక్షలు నిర్వహించిక్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించాలని డీఎం అండ్ హెచ్ఓ గుండాల మురళీధర్ సూచించారు. జాతీయ క్షయ నివారణపై గురువారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో క్షయ వ్యాధి నోడల్ పర్సన్స్, ల్యాబ్ టెక్నీషియన్, టీబీ సూపర్వైజర్లతో జిల్లా వైద్యా శాఖ అధికారి డాక్టర్ మురళీధర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాల నుంచి దగ్గు ఉన్నచో తెమడ పరీక్ష చేయించాలని, ప్రతి నెల స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేసి, క్షయ వ్యాధి గ్రస్తులను గుర్తించాలని అన్నారు, క్షయ వ్యాధి ఉన్న వారు, ఆరు నెలలు మందులు వాడిన చో క్షయ నయమవునని అన్నారు, వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కోసము ప్రతినెల క్షయ వ్యాధిగ్రస్తునికి 500 రూపాయలు కూడా ఇవ్వడం జరుగుతుందని,ప్రజలందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. పుట్టగానే పిల్లలకు బీసీజీ వ్యాక్సిన్ టీకా వేయించాలని ప్రతి ఆశ కార్యకర్త ఆరోగ్య



కార్యకర్త ప్రజల్లో అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, కె.వి రాజు హెల్త్ ఎడ్యుకేటర్, హెచ్ ఈవో రామకష్ణ, నీలిమ శ్వేత, అశోక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వరి సాగులో యాజమాన్య పద్ధతులు చేపట్టాలి

నవతెలంగాణ-గార్ల

వరి పంటల సాగులో రైతులు యాజమాన్య పద్ధతులు, కలుపు నివారణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు అన్నారు.మండలం లోని పుల్లూరు గ్రామం లో జాతీయ ఆహార భద్రతా పథకంలో సాగు చేసిన వరిలో నేరుగా వెదజల్లే పద్ధతి క్లస్టర్ డెమోను బుధవారం వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో జింక్ లోప లక్షణాలు కనిపిస్తున్నాయని, జింక్ లోపం వున్నప్పుడు మొక్కలో ఎదుగుదల లోపిస్తుందని, మొగి పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ అనే మందును, ఒక లీటర్ నీటికి 2 గ్రా,లు జింక్ సల్ఫేట్ తో కానీ, ఎంట్రాకాల్ లేదా జడ్78తో కానీ కలిపి పిచికారీ చేయాలన్నారు.పైపాటుగా



25కేజీల యూరియా, 15కేజీల పొటాష్‌ను వేయాలని రైతులకు సూచించారు. పంటలలో వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలను పాటించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. కార్యక్రమంలో రైతులు సురేష్ ఉన్నారు.



నాణ్యమైన వైద్య సేవలందించాలి

కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ అద్విత్ కుమార్ సింగ్ ఆదేశించారు. గురువారం, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన, కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్‌సింగ్, ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆర్బీఎస్కె ఆధ్వర్యంలో నడిచే (డిఈఐసి)ని తక్షణమే సేవలను ప్రారంభించాలని పిల్లలకు కావాల్సిన ఫిజియోథెరపీ, డెంటల్, తదితర సౌకర్యాలను కల్పించాలని సంబంధిత వైద్య అధికారులకు సూచించారు, ఆస్పత్రిలో డయాలసిస్ పేషెంట్లకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తొర్రూరులో డయాలసిస్ సెంటర్ మిషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి ఎలాంటి ఆటంకాలు లేకుండా వైద్య సేవలు అందించాలని, సూచించారు, ఈ తనిఖీలో ఆయన వెంట జిల్లా ఆసుపత్రి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, డాక్టర్ హర్షవర్ధన్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.



గాడిపెల్లి ప్రమీలకు జీ నాగయ్య పరామర్శ

నవతెలంగాణ మహబూబాబాద్

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి గాడిపెల్లి ప్రమీల మాతృమూర్తి పల్లె అనసూర్య గుండెపోటుతో మృతి చెందగా గురువారం సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య ప్రమీల ఇంటికి వెళ్లి అనసూర్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ప్రమీలకు మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆకుల రాజు, కందునూరు శ్రీనివాస్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత, బొల్లం అశోక్ కుమార్, సిపిఎం గార్ల మండల కార్యదర్శి అల్వాల సత్యవతి, ఐద్వా పట్టణ కార్యదర్శి శాగంటి భాగ్యమ్మ, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు బేతమల్ల విజయలక్ష్మి, ఏ సావిత్ర, మమత, ఎస్కే ఖాజా, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



కేంద్రీయ విద్యాలయంలో హరిత మహోత్సవం

నవతెలంగాణ-మహబూబాబాద్

మొక్కలను నాటి ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని కేంద్రీయ విద్యాలయం మహబూబాబాద్ ఇన్చార్జి ప్రిన్సిపల్ ముఖేష్‌కుమార్ అన్నారు. హరిత మహోత్సవంలో భాగంగా గురువారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి వివిధ రకాల పండ్ల, ఔషధ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలను నాటడం ద్వారా చెట్ల సంఖ్య పెరిగి వాతావరణం సమతుల్యత చెందడంతో పాటుగా ఉష్ణోగ్రతలను తగ్గిస్తూ ప్రకతి వైపరీత్యాలనుండి మానవుని మొక్కలు కాపాడుతాయని తెలిపారు. మొక్కలను నాటడమే కాకుండా , సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని విద్యార్థులకు హితబోధ చేశారు.ఈ కార్యక్రమంలో నితీష్ కుమార్, ఇమాముద్దీన్ మహమ్మద్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



మార్కెట్ కార్మికులకు యూనిఫామ్ ఇవ్వాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

వ్యవసాయ మార్కెట్‌లో పని చేస్తున్న హమాలీ, కూలీ, దడువాయి, యాడ్ క్లీనింగ్, బండ్ల హమాలీలకు 2024 సంవత్సరానికి సంబంధించిన యూనిఫామ్ ఇవ్వాలని తెలంగాణ హమాలిఅండ్ మిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్య రాము డిమాండ్ చేశారు. గురువారం గతేడాదికి సంబంధించిన బట్టలు ఇవ్వాలని కోరుతూ మార్కెట్ కార్యాలయం మార్కెట్ అధికారి అమరలింగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం హమాలీ యూనియన్ అధ్యక్షులు మిట్టగడుపుల వెంకన్న అధ్యక్షతన యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్య రాము మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నరేంద్రమోడీ ప్రభుత్వం కార్మికుల పట్ల వ్యతిరేకంగా, పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఉన్న కార్మిక చట్టాలను సవరిస్తూ 44చట్టాల్ని నాలుగు కోడ్‌లుగా మారుస్తూ కార్మికుల నడ్డి విరిచారని ఆందోళన వ్యక్తం చేశారు. అసంఘిటితరంగ కార్మికుల సమగ్ర చట్టం కోసం హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు తేజవత్ శోభన్, బొమ్మగాని వెంకన్న, బండి రాజు, ఉదరి వీరయ్య, కాసు సూరయ్య, నాన బాల దూడయ్య, పీర్నాకీ శీను ముత్యాల ఉపేందర్, జాటోత్ మంజుల, తార, ఈరమ్మ, హేమి, రంగమ్మ పాల్గొన్నారు.

దేవుడి మాన్యంలో అక్రమ మైనింగ్

సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాస రెడ్డి

నవతెలంగాణ-వెంకటాపురం

మండల పరిధిలోని మొర్రవానిగుడేంలో సర్వేనెం.97,98,100లో తన తాత పిట్టా అప్పల స్వామి రెడ్డి స్థానిక వేంకటేశ్వర స్వామి దేవస్థానంకు 27 ఎకరాల భూమి విరాళంగా ఇస్తే అభూమిలో ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా , హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ దృష్టికి తీసుకుని వెళ్లినట్లు సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాస రెడ్డి గురువారం తెలిపారు. 27 ఎకరాల భూమిలో 13 ఎకరాల్లో ఇసుక మేటలు వేసాయన్నారు. ఆ ఇసుక మేటలు వేసిన భూమిని కాంట్రాక్టర్లకు అప్పగించారని తెలిపారు. ఆ ఇసుక మేటలలోని ఇసుక తరలింపు ద్వారా కోట్ల రూపాయలు వచ్చినా ఒక్క రూపాయి వెంకటేశ్వరస్వామి అకౌంట్‌లో జమ చేయలేదని అన్నారు. ఈ విషయం పై పూర్తి స్థాయిలో విచారణ జరిపి దేవాదాయశాఖ అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

కర్నాలకుంటలో ఆగని మట్టి దందా !

ఎలాంటి అనుమతులు లేకుండానే తవ్వకాలు
కేసులు పెట్టిన ఆగని వైనం
మరొకరిపై పోలీస్ స్టేషన్‌లో
ఐబీ అధికారుల ఫిర్యాదు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చేల్పూర్ శివారు 1000 క్వార్టర్స్ సమీపంలో ఉన్న కర్నాల కుంటలో మట్టి తవ్వకాలు ఆగడం లేదు. విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు చేస్తూ నిబంధనలను పాతర పెడుతున్నారు. బుధవారం మట్టి తవ్వకాలు చేస్తు



న్న పాముకుంట్ల సమ్మయ్య అనే వ్యక్తిపై ఐబి ఈఈ ప్రసాద్‌గౌడ్ ఆదేశాల మేరకు ఏఈ సమ్మారావు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించాడు. ఇదే రోజు రాత్రి తోకల విజేందర్ రెడ్డి అనే వ్యక్తి కర్నాల కుంటలో జెసిబి, ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తుండగా పట్టుకొని గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఏఈ సమ్మారావు తెలిపారు. చెరువుల్లో కుంటల్లో మట్టి తీయవద్దని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేసినప్పటికీ మట్టి మాఫియా ఆగడం లేదు. రాత్రివేళ కర్నాలకుంట పరిసరాల్లో యథేచ్ఛగా అక్రమ మట్టిరవాణా కొనసాగుతోంది. సంబంధిత శాఖల అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. అధికారులు మట్టిరవాణాపై నిఘా పెట్టకపోవడంతో ఇదే అదునుగా మట్టిని రవాణా చేస్తూ కొందరు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ అధికారుల అండదండలతోనే అక్రమ మట్టి రవాణా కొనసాగుతుందని పరిసర గ్రామాల ప్రజలు, ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై స్థానిక ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రెండు రోజులుగా మట్టి తవ్వకాలను ఐబీ అధికారులు అడ్డుకోవడంతో మట్టి మాఫియా వారిపై తిరగబడినట్లు తెలుస్తోంది దీంతో సంబంధిత ఐబీ శాఖ అధికారులు గణపురం పోలీస్ స్టేషన్ లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కర్నాలకుంటలో మట్టి దందాను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

108 సేవలు సద్వినియోగం చేసుకోవాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేనేజర్ మెరుగు నరేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లా ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత 108 సేవలు సద్వినియోగం చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా 108 జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ తెలిపారు.గురువారం జయశంకర్ జిల్లా కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ రోహిణి ఆధ్వర్యంలో ఆశ వర్కర్స్ ఏఎన్ఎం లకు 108 అంబులెన్స్ సేవలు అత్యాధునిక పరికరాల సాంకేతిక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 108 జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ మాట్లాడుతూ... ప్రభుత్వం అందిస్తున్న 108 అంబులెన్స్ 102 సర్వీస్, ఎన్‌సిడి, నియో నటల్, పార్థివ వాహన సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ రవి రాథోడ్, ఆశాస్, ఏఎన్ఎం, 108 సిబ్బంది, 102 పైలట్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

కొండంపల్లి భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

ఆర్డిఓ రవి, సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-గణపురం

మండలంలోని నగరంపల్లి శివారు కొండంపల్లి గ్రామంలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు న్యాయం చేస్తామని భూపాలపల్లి ఆర్డీఓ రవి సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం కొండంపల్లి గ్రామంలో 41 ఎకరాలు 29 గుంటల భూసేకరణ ప్రక్రియపై తుది ప్రతిపాద నలు ఖరారు చేసేందుకు గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామస్తుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణకు సంబంధించిన సవాళ్లు, సమస్యలు, పరిష్కార మార్గాలపై చర్చించారు. భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తాహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్, ఎస్ఓటు జీఎం కవీంద్ర, ప్రాజెక్ట్ ఆఫీసర్ బిక్షమయ్య, మేనేజర్ శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో గురువారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్. ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 20వేల రూపాయలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బందారి శంకర్. బూర రాజగోపాల్. మాదాసు అర్జున్. మాదాసు మొగిలి. బటిక స్వామి. మూల శ్రీనివాస్ గౌడ్. దయ్యాల భద్రయ్య. తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-గణపురం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీ రిజర్వేషన్ ప్రకటించినందుకు గురువారం మండల కేంద్రంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు మేడిపేల్లి రాజు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉందని అందుకే బీసీ రిజర్వేషన్ కల్పించాడన్నారు. దీంతో బీసీల లెక్క తేలిందన్నారు. ఇకనుండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు మరింత న్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. అనంతరం మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు ఆరుముల్ల ఎల్లస్వామి ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు రేపాక రాజేందర్, భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేంపటి భువన సుందర్, జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు బోనాల రాజమౌళి, మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్‌గౌడ్, దూడపాక దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి పాలాభిషేకం

నవతెలంగాణ-మహాదేవపూర్

అసంబ్లీలో ఏబీసీడీ వర్గీకరణపై బిల్లు పాస్ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, సీనియర్ నాయకులు కటకం అశోక్, గుడాల శ్రీనివాస్, వామన్‌రావు, డాక్టర్ శంకర్, గంగయ్య మాజీ ఎంపీటీసీ సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకరయ్య,తిరుపతిరెడ్డి, టౌన్ యూత్ ప్రెసిడెంట్ నాయింమొద్దీన్, యువజన నాయకులు రాఘవేంద్ర సంతోష్, దుర్గ ప్రసాద్ పాల్గొన్నారు.

క్రీడాకారుడికి ఢిల్లీ డిఫెన్స్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-మహాదేవపూర్

మారుమూల పలిమెల మండలానికి చెందిన క్రీడాకారిణి పార ఒలమిపిక్స్ గోల్డ్ మెడల్ విజేత కావేరి జ్యోతికి మాజీ జెడ్పిటిసి సహకార బ్యాంకు చైర్మన్ సల్లా తిరుపతిరెడ్డి మిత్రుడు ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ కొత్త సతీసురెడ్డి గురువారం రూ.38000 ఆర్థికసహాయం చేసారు.

దళిత బిడ్డలకు డప్పులు పంపిణీ

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్‌మాదిగ, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ ఆధ్వర్యంలో డప్పులు పంపిణీ చేశారు. భూపాలపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఇన్‌చార్జ్ అంబాల చంద్రమౌళి మాదిగ హాజరై మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ కోసం లక్ష డప్పులు వెయ్యి గొంతుల సాంస్కృతిక ప్రదర్శన హైదరాబాదులో జరగబోయే సభకు డప్పు చేత పట్టుకొని తరలిరావాలన్నారు. ఎంఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రేణుకుంట్ల సంపత్, ఎంఎస్పీ జిల్లా నాయకులు కన్నూరి సారయ్య అక్కల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

సేంద్రీయం పెంచితే అధిక దిగుబడి



ఉద్యానవన శాస్త్రవేత్త నాగరాజు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నేలలో సేంద్రియ కర్బనం పెంచితే అధిక దిగుబడులు సాధించొచ్చని ఉద్యానవన శాస్త్రవేత్త నాగరాజు తెలిపారు. గురువారం భూపాలపల్లి మండల కేంద్రంలోని జంగేడు గ్రామ శివారులో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ ఆధ్వర్యంలో క్షేత్ర పరిశీలన, మిరప పంట రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం, జేవిఆర్ ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు పాల్గొని క్షేత్ర పరిశీలన చేసి రైతులకు మిరపలో సమగ్ర సస్యరక్షణ మేలైన యాజమాన్యం పద్ధతులపై వివరించారు. శాస్త్రవేత్త నాగరాజు మాట్లాడుతూ... రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి చేయాలన్నారు. పంట నాటిన దశ నుండి ఎకరానికి 40-50 నీలిరంగు, తెలుపు,పసుపు రంగు జిగురు అట్టలు పెట్టడం ద్వారా రసం పీల్చే పురుగుల ఉధృతి నివారించొచ్చన్నారు. అలాగే సాగులో తీసుకోవాల్సిన మెళకువలపై ప్రత్యేక ప్రణాళిక తయారు చేసి రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిసాత్మని తెలిపారు. అనంతరం శాస్త్రవేత్త ప్రశాంత్ చీడపీడలు, సమగ్ర నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... రైతులకు మిరప తోటల సాగు పై అవగాహన సదస్సులు మరిన్ని నిర్వహిస్తామన్నారు. ఉద్యాన అధికారి సునీల్ మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, ఉద్యానశాఖ అధికారులు ఇతర సిబ్బంది, అభ్యుదయ రైతులు గంపల సంజీవ్, వేషాల సాంబయ్య, గుడిపాటి సుధాకర్ రెడ్డి, బానోత్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మిర్చి పంట క్షేత్ర ప్రదర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో రైతు తడుకల రాములు మిరప తోటలో గురువారం అడ్వాంట సీడ్స్ గోల్డెన్ వండర్ రకం మిర్చి పంటపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. సుమారు 200 మంది రైతులు తిలకించారు. ప్రస్తుత వాతావరణాన్ని చీడ



పీడలు తట్టుకొని పంట ఏపుగా పెరిగి మంచి కాపు వచ్చిందని పలువురు రైతులు సంతోషం వ్యక్తం చేశారు. కంపెనీ మేనేజర్ మనోజ్ చౌదరి మాట్లాడుతూ రైతులు నాణ్యమైన గోల్డెన్ వండర్ విత్తనాలు ఎంచుకోవాలని, అధిక దిగుబడి పొందాలని సూచించారు. ఈ కార్య క్రమంలో కంపెనీ నేషనల్ మేనేజర్ అమూల్ శర్మ, జోనల్ మేనేజర్ వసంతన్, క్రాప్ మేనేజర్ విక్రమ్, డిస్ట్రిబ్యూటర్లు కటకం అశోక్, కడార్ల శంకర్, డీలర్లు సంపత్, రాజ్‌కుమార్, రాజబాబు .శేఖర్ . తదితరులు పాల్గొన్నారు.

నాగేశ్వర్‌రావు కుటుంబాన్ని ఆదుకోవాలి





బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు
కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో గత నెల 23వ తేదీన ఇల్లు రాలేదని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన మతుడు నాగేశ్వర్‌రావు కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. గురువారం నాగేశ్వంరావు కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులతో పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమ్మరి నాగేశ్వర్‌రావు అనే రైతు గ్రామ సభలో ఇందిరమ్మ ఇంటి లిస్ట్‌లోతన పేరు రాలేదని ఆవేదనకు గురై పురుగుల మందు తాగి మతి ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. మృతుడి కుటుంబానికి రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. కుటుంబలో ఒకరికి ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు ప్రదీప్‌రావు, రఘు, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబానికి అండగా ఉంటాం

నాగేశ్వర్‌రావు కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, తాడ్వాయి మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నాగేశ్వర్‌రావు ఎంజీఎంలో మరణించగా అతడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ తీసుకున్న ఆరు పథకాల వల్ల ఒక రైతు మరణించారని పెద్ది అన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

9,10 తేదీల్లో ఏఐఎస్ఎఫ్ జాతీయ సమావేశాలు

జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

హైదరాబాద్ లో ఫిబ్రవరి 9,10 తేదీల్లో ఏఐఎస్ఎఫ్ జాతీయ సమావేశాలు నిర్వహించుకోవడం జరుగుతుందని, విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ సూచించారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో స్థానిక రావినారాయణరెడ్డి భవన్ లో ఏఐఎస్ఎఫ్ నాయకులు జాతీయ సమావేశాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ నెల 9వ తేదీన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి హాజరువుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై మతతత్వ భావజాలాన్ని రుద్దడానికి ప్రయత్నిస్తుందని, విద్యను కాషాయీకరణ, ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నిస్తుందని తెలిపారు. అంబేద్కర్, భగత్ సింగ్, పెరియార్ మహనీయుల జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల నుండి తొలగిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో హామీల్లో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం బడ్జెట్లో విద్య రంగానికి 15శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గురుకులాల్లో,సంక్షేమ హాస్టల్ లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం హాస్టల్లో అమలు చేయడం లేదని అన్నారు. ప్రభుత్వాలు విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు జక్కుల అనిరుద్, మొర్రే సాయికష్ణ, దొంతరబోయిన అజయ్,సురేంద్ర చారి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

పూర్తి వేతనాలు అందించి పోస్టులు పెంచాలి : ఏఐటీయూసీ



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రెండవ ఏఎన్ఎంలకు పూర్తి వేతనం అందించాలని ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఫిమేల్) పరీక్ష నోటిఫికేషన్ కు సంబంధించి కచ్చితంగా పోస్టులు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్ డిమాడ్ చేశారు. పోస్టులను పెంచడంతోపాటు పరీక్షకు అర్హతలేని వారికి 10 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్‌తోపాటు , 100శాతం గ్రాస్ శాలరీ ఇవ్వాలని రెండవ ఏఎన్ఎంలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా వైద్యాధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ముఖ్య అతిథిగా సతీష్ పాల్గొని ప్రసంగించారు. రెండు దశాబ్దాలుగా వీరితో పని చేయించుకున్న ప్రభుత్వాలు చివరకు ఉద్యోగ విరమణ సమయంలో వట్టి చేతులతో ఇంటికి పంపించడం సరికాదన్నారు. నూతన ఆర్థిక విధానాలతో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వంటి పేర్లతో అంకొర జీతాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2021 లో పిఆర్సి అమలులోకి వస్తే నేటివరకు బకాయిలు చెల్లించకపోవడం అధికారుల లోపమేనన్నారు. గతంలో కార్మిక నాయకులతో జరిగిన చర్చల్లో భాగంగా గ్రాస్ శాలరీ అమలు కోసం త్రిసభ్య కమిటీని వేశారని, కానీ ఇంతవరకు దాన్ని అమలు చేయలేదన్నారు. సెకండ్ ఏఎన్ఎం లకు పూర్తి వేతనం ఇచ్చి వారి డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. లేదంటే ఈనెల 17 నుండి నిరవధిక సమ్మె చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం సూపరింటెండెంట్ వేణుకు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెండవ ఏఎన్ఎంలు పార్వతి, శ్యామలత,రజిత,సునీత, అనసూయ, గీత, శోభలత, రజిత, రమాదేవి, రమాదేవి, స్వరూప, మంగా, లక్ష్మి, భాగ్యలక్ష్మి, పద్మ, శ్రీలత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

రెండేండ్లుగా కాలయాపన ఎందుకు ?

నవతెలంగాణ-మల్హర్‌రావు

జెన్కో ఉపరితల బొగ్గు గని కింద భూములు కోల్పోయి డేంజర్ జోన్‌లో నివసిస్తున్న తాడిచర్ల గ్రామస్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించేంత వరకు బ్లాస్టింగ్ నిలిపివేయాలని తాడిచర్ల కాపురం గ్రామాల జెన్కో భూ నిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ తరుపున అధ్యక్షులు కేసారపు రవి హైకోర్టు న్యాయవాది పిఎన్ రాజు ఆధ్వర్యంలో హైకోర్టును ఆశ్రయించగా గురువారం బెంచ్ మీదకు వచ్చినట్లు కేసారపు రవి తెలిపారు. గ్రామస్తుల నుండి వ్యవసాయ భూములను సేకరించి వారి గృహాలను డేంజర్ జోన్ పరిధిలో ఉన్నాయా సర్వే చేసి హద్దులు నిర్ణయించి 2022లో ప్రిలిమినరీ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత నేటికీ ఎందుకు నష్టపరిహారం ఇవ్వలేదని రేండేళ్ళుగా కాలయాపన పై హైకోర్టు జస్టిస్ శ్రీనివాసరావు ప్రశ్నించినట్లు తెలిపారు.

దీంతో స్పందించిన జెన్కో న్యాయవాది గహాలకు 650 మీటర్ల దూరంలో ఉందని సమాధానం ఇవ్వగా దానికి హైకోర్టు జస్టిస్ శ్రీనివాసరావు ప్రాజెక్టు ఓపెన్ అయి బ్లాస్టింగ్ చేస్తున్నారా లేదాని ప్రశ్నించాడన్నారు. 650 మీటర్లనేది పెద్ద విషయం కాదని తాడిచర్ల గ్రామస్తులు డేంజర్ జోన్ లోనే నివసిస్తున్నారని జెన్కో న్యాయవాదికి తెలిపారన్నారు. జెన్కో తరఫున కౌంటర్ దాఖలు చేయడం కోసం మూడు వారాల గడువు కావాలని కోరినట్లు చెప్పారు. నష్టపరిహారం చెల్లింపులో ఆలస్యం పై హైకోర్టు జస్టిస్ పలు ప్రశ్నలు సంధించినట్లు తెలిపారు.

10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకం

ఎన్నారై రవి పులి సహకారంతో ఆల్ ఇన్ వన్ గైడ్స్ పంపిణీ

నవతెలంగాణ -తాడ్వాయి

ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, కష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలని ఎన్నారై రవి పులి విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. గురువారం మండలంలోని కాటాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు ఉపయోగపడే రూ. 15000 విలువ చేసే ఆల్ ఇన్‌వన్ గైడ్స్ బుక్స్‌ను 30మంది విద్యార్థులకు, వారి సోదరుడు, కాటాపూర్ మాజీ సర్పంచ్ పులి నర్సయ్య గౌడ్ చేతుల మీదుగా, ప్రధానోపాధ్యాయులు బాణాల సుధాకర్ సమక్షంలో అందజేశారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యుత్ తోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు అని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో కూడా రాణించాలని, ఇందుకు ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జీవన్‌లాల్, కోడూరి సమ్మయ్య, సుతారి పాపారావు, గోరంట్ల రాజేష్, జయపాల్, వెంకటేశ్వర్లు, సామ్సన్, మోహన్, ఫిజికల్ డైరెక్టర్ (పిడి) విజయ, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్‌కు ఎంపిక

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూరు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థి వాసంపల్లి జాషువా 8వ తరగతి నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ కు సెలెక్ట్ అయినట్లు ప్రధానో ఉపాధ్యాయుడు అశోక్ తెలిపారు. ఈ స్కాలర్షిప్ ద్వారా ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు ఇంటర్మీడియట్ వరకు పొందడం జరుగుతుందన్నారు. నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ ఎగ్జామ్ లో విద్యార్థి విజయం సాధించడానికి క షి చేసిన ఉపాధ్యాయ బ ందానికి క తజ్ఞతలు తెలిపారు.

మోడల్ పాఠశాల విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్ కు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ తిరుపతి తెలిపారు. పి రిషిత. ఎ. శ్రీకష్ణ అనే ఇద్దరు విద్యార్థులు నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ కు సెలెక్ట్ అయినట్లు తెలిపారు. ఈ స్కాలర్షిప్ ద్వారా ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు ఇంటర్మీడియట్ వరకు పొందడం జరుగుతుందన్నారు. నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ ఎగ్జామ్ లో విద్యార్థి విజయం విద్యార్థులను అభినందించారు.

నేషనల్ మెరిట్ స్కాలర్సిప్‌కు ఎంపిక

నవ తెలంగాణ-మల్హర్ రావు.

మండల కేంద్రమైన తాడిచెర్లలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బోయిని సిరిచందన, పోలోజు వర్షిని విద్యార్థినిలు నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైనట్లుగా పాఠశాల ప్రాధానోపాధ్యాయులు సిహెచ్. తిరుపతి గురువారం తెలిపారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా మెరిట్ విద్యార్థులకు అందిస్తున్న స్కాలర్షిప్ ప్రతి సంవత్సరం రూ.12 వేలు ఇంటర్మీడియట్ వరకు పొందడం జరుగుతుందన్నారు.స్కాలర్ షిప్‌కు సెలక్ట్ కావడంపై విద్యార్థినులకు అభినందనలు తెలిపారు. ఈ నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ ఎగ్జామ్ లో విద్యార్థి విజయం సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ జెడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త ఎండి రహమ్మన్ గురువారం అనారోగ్యంతో మతి చెందగా విషయం తెలుసుకున్న మండల మాజీ జెడ్పిటిసి గొనె శ్రీనివాసరావు రహమ్మన్ భౌతికయానికి నివాళులర్పించారు. అధైర్య పడొద్దు బిఆర్ఎస్ పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని మ తుని కుటుంబానికి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, మాజీ అధ్యక్షుడు తాజొద్దీన్, నాయకులు అన్నమనేని మధుసూధన్ రావు, మల్క రాజేశ్వర్ రావు, తిక్క వినయ్ పాల్గొన్నారు.

సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం పంగిడిపల్లిగ్రామానికి చెందిన పురాణం భవాని కుమారుడు సంతోష్ మొగుళ్ళపల్లి లోని ఎస్సీ హాస్టల్లో చదువుకుంటున్నాడు. ఈ క్రమంలో చలి వాగులో పడి చనిపోగా బాధిత కుటుంబాన్ని సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్, బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బుచ్చయ్య గౌడ్ కలిసి పరామర్శించారు. విద్యార్థి మరణంకు కారణమైన వారిని శిక్షించి బాధిత కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాముత్తారం మండలం మినాజీపేట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న తోలెం లచ్చయ్య, మీసాల బానయ్య, పింగళి శ్రీనివాస్ రెడ్డిలను గురువారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ఇదే గ్రామంలో మొరపల్లి మహేందర్ రెడ్డి ఇటీవల మరణించగా బాధిత కుటుంబాలను పరామర్శించారు. బీఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాటారం,మహాముత్తారం,మల్హర్ రావు మండలాల్లోని పలు గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతోపాటు పలు కారణాలతో మృతిచెందిన, అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు బాధితులను గురువారం మంథని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పరామర్శించి ఓదార్చారు. అధైర్య పడొద్దు బీఆర్ఎస్ అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారిపై చర్యలు తీసుకోవాలి

టీఎస్‌జెయు(ఎన్‌యూజేఐ)

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పత్రిక, మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించేలా జర్నలిస్టును బెదిరింపులకు గురిచేస్తున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(ఎన్‌యూజేఐ) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, పధాన కార్యదర్శి జల్లి రమేష్ లు డిమాండ్ చేశారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్‌లో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ... భూపాలపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కులం, నివాసం, ఆదాయం సర్టిఫికెట్ల జారీ చేయడం ఆలస్యం కావడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. జర్నలిస్టులు కథనం రాస్తే బెదిరింపులకు గురిచేడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

7

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబాబాద్

శుక్రవారం ఫిబ్రవరి 7, 2025 www.navatelangana.com

బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

-స్టేట్ జెండర్ కోర్డినేటర్ హజారి శిరీష

-గిరిపురం కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల సందర్శన

నవతెలంగాణ-మరిపెడ



కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి బాలికలు భవిష్యత్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్టేజ్ జెండర్ కోర్డినేటర్ హజారి శిరీష అన్నారు. గురువారం మరిపెడ మండలం గిరిపురం క్రాస్ రోడ్డులో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను ఆమె సందర్శించారు. ముందుకు స్టేట్ జెండర్ కోర్డినేటర్కు విద్యార్థినిలు పుష్పగుచ్ఛాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం పాఠశాలను సందర్శించి 10వ తరగతి క్లాస్ రూమును పరిశీలించారు. విద్యార్థినిల సామార్థ్యాలను తెలుసు కున్నారు. తల్లిదండ్రులకు భారంగా మారకుండా గొప్పస్థాయికి ఎదగాలన్నారు. అందుకు అనుగుణంగా లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెండర్ కోర్డినేటర్ గుండ్ల విజయకుమారి. పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ మాధవి, ఉపాధ్యాయుల బృందం. విద్యార్థినిలు పాల్గొన్నారు.



రిజర్వేషన్లను పెంచే దిశగా ప్రభుత్వం ఆలోచించాలి

మాల మహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్

నవతెలంగాణ-తొర్రూరు

ఎస్సీ వర్గీకరణ కాకుండా రిజర్వేషన్లను పెంచేలా ప్రభుత్వం ఆలోచించాలని మాల మహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ అన్నారు. గురువారం తొర్రూరు పట్టణంలోనిస్థానిక మాల మహానాడు సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు చిట్టిమల్ల మహేష్తో కలిసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కాకుండా దళితుల రిజర్వేషన్లు పెంచేలా కృషి చేయాలని కోరారు. రెండు రోజుల క్రితం శాసనమండలి, శాసనసభలో ఎస్సీ వారికి కరుణ బిల్లును ఆమోదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ దళిత జాతిని విచ్ఛిన్నం చేసే కుట్రలో భాగంగా మనువాదుల మెప్పుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా నిర్ణయం తీసుకోవడం మంచిది కాదనిహెచ్చరించారు. దళిత జాతి రిజర్వేషన్లను పెంచేందుకు జాతీయ మాల మహానాడు ముందుండి పోరాటం చేస్తుందని, దళిత జాతి బిడ్డలందరు పాల్గొనాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ వేసి దళితుల సంఖ్యను తక్కువ చూపించి రిజర్వేషన్ తగ్గించడానికి కుట్రలు పన్నుతున్నారని తక్షణమే వర్గీకరణ బిల్లును రద్దు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహా నాడు జిల్లా యూత్ నాయకులు రాకేష్, నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్, చిట్టిమల్ల కిరణ్, సుధాకర్ పాల్గొన్నారు.



టీపీసీసీ అధ్యక్షుడిని సన్మానించిన రంజిత్‌రెడ్డి

నవతెలంగాణ నెల్లికుదురు

టిటిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌ను గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కాసం రంజిత్‌రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించినట్టు తెలిపారు. హైదరాబాద్‌లో మహేందర్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందజేశారు. అనంతరం మహేష్‌కుమార్‌గౌడ్‌ను తమ ప్రాంతానికి అధిక నిధులు వెచ్చించి అభివృద్ధికి కృషి చేయాలని కోరినట్టు రంజిత్‌రెడ్డి తెలిపారు.

విద్యార్థులు లక్ష సాధన దిశగా సాగాలి

నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్ బాబు

నవతెలంగాణ-నెల్లికుదురు

విద్యార్థులు తాత్కాలికమైన విలాసాల వైపు మొగ్గుచూపుకుంటా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగడానికి లక్ష సాధన వైపు ముందుకు సాగాలని నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్ బాబు విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పదో తరగతి ఇంటర్నెట్ విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా కౌన్సిలింగ్ నిర్వహించారు. విద్యార్థులు తప్పుడు మార్గాల వైపు అడుగులేస్తున్నారని తమకు సమాచారం ఉందని, ప్రవర్తన తీరుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

నులి పురుగుల నిర్మూలనపై అవగాహన కలిగి ఉండాలి

మున్సిపల్ కమిషనర్ పి శాంతికుమార్

నవతెలంగాణ-తొర్రూరు

నులి పురుగుల నిర్మూలనపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ పి శాంతికుమార్ అన్నారు. గురువారం జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా తొర్రూర్ మున్సిపల్ కార్యాలయంలో వైద్యాధికారి ప్రియాంకతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నులిపురుగుల నిర్మూలన ప్రాముఖ్యత గురించి వైద్య సిబ్బందికి, ఆశ, అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 10న 10న ఒకటి నుండి 19ఏండ్ల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రమే ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు, జూనియర్, డిగ్రీ కళా శాలలు, అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ జరుగుతుందని తెలిపారు. మాత్రలు వేసే బాధ్యత వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలపై ఉంటుందని తెలిపారు. పిల్లల్లో నులి పురుగుల వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు మరియు బరువు తగ్గడం జరుగుతాయని, ఆల్బెండజోల్ తీసుకోవడం వల్ల ఈ పరిస్థితులను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గార్ల : 1-19ఏండ్ల లోపు వయసు కలిగిన పిల్లలకు ఈ నెల 10 నుండి 17వ తేదీ వరకు ప్రతి ఒక్కరికీ



ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా మింగించాలని ముల్కనూరు పిహెచ్ సి వైద్య అధికారి టి.శివకుమార్, ఎంపిడివో మంగమ్మలు అన్నారు. స్థానిక ఎంపిడివో కార్యాలయంలో బుధవారం జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది కి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మాత్రలను వేసుకోకపోతే రాబోయే దుష్పరిణామాలును అర్థం అయ్యేలా వివరించాలని చెప్పారు. దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడే పిల్లలకు మాత్రలను వేయవద్దని, పిల్లలకు మాత్రలు వేసి రెండు గంటల సేపు పరిశీలన లో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మంకిడి వీరభద్రరావు, సిబ్బంది సక్కుబాయి, ఇస్మాయిల్‌బేగ్, అంగన్‌వాడి సూపర్ వైజర్‌లు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గూడూరు : ఈ నెల 10న నులి పురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తాసిల్దార్ శ్వేత అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల టాస్కోర్స్ మీటింగ్ లైన్ డిపార్ట్మెంట్ విద్య, ఐకెపి, ఐసిడిఎస్, అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ నెల 10వ నులిపురుగుల ఆల్బెండజోల్ టాబ్లెట్లను ప్రతి ఒక్క పిల్లలకు మింగించేలా అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో కలిసి విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం అయోధ్య పురం వైద్యాధికారి బి యమున, తీగలవేణి వైద్యాధికారి రాంబాబు మాట్లాడుతూ పిల్లలు తరచూ చేతులు శుభ్రంగా కడిగేలా పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు చూడాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వీరస్వామి, మండల విద్యాధికారి రవీందర్, మండలంలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఐకెపి సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్లు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు

మరిపెడ : చిన్నారుల ఆరోగ్యానికి నులి పురుగులు నివారణ ఎంతో కీలకమని, పిల్లలు, పెద్దలు నులిపురుగుల నిర్మూలనకు ఆల్బండజోల్ మాత్రలు పంపిణీ చేస్తామని తప్పనిసరిగా పిల్లలకు వేయించాలని మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10వ తేదీన జరిగే జాతీయ నులి పురుగుల దినోత్సవంలో భాగంగా నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై మండల స్థాయి అవగాహన కార్యకమం నిర్వహించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కష్ణమూర్తి, ఎంపిడీఓ కనుకదుర్గ, మండల విద్యాశాఖ అధికారి గాడె అనితాడేవి, ఎంపిఓ ధరావత్ సోమ్లాల్ నాయక్, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, టీచర్స్, హెల్త్ సూపర్వైజర్లు కష్ణ, పద్మ, లక్ష్మి, ఆచార్యులు, అంగన్వాడీ సూపర్వైజర్లు, కార్యదర్శులు, ఆశాలు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

ఘనంగా బంజారో సాంస్కృతిక సమ్మేళనం

- బంజారుల వేషధారణలతో అలరించిన బంజార ఉపాధ్యాయులు

- ఆకట్టుకున్న బంజారుల సంప్రదాయ దుస్తుల స్టాల్

- తీజ్, బోగ్ బండారో పండుగల

నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ సంస్కృతిలో బంజారుల పాత్ర అత్యంత విశేషమైందని, బంజారులు ప్రకతితో అత్యధికంగా మిళితమై ఉంటారని పంట పొలాలు, పశు సంపదను అత్యంత ప్రేమగా చూస్తారని స్టేట్ జెండర్కో ఆర్డినేటర్ హజారి శీరిష అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఆడిటోరియంలో జిల్లా సమగ్ర విద్య శాఖ, స్థానిక సీతారంపు జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆధ్వర్యంలో బంజారుల రాష్ట్ర సాంస్కృతిక సమ్మేళన కార్యాక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హజరైయ్యారు. రెండ్రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో 18పాఠశాలకు చెందిన విద్యార్థులు, బంజార ఉపాధ్యాయ బృందం, వివిధ రంగాలకు చెందిన గిరిజన అధికారులు భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా ఆడిటోరియంలో బంజారుల పండుగ అయిన తీజ్ పండుగ



గురించి, వారి జీవన శైలి గురించి సంప్రదాయ దుస్తులు ధరించి అద్భుతంగా వివరించారు. ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కల్చరల్ పోటీలు స్పెక్టేటర్లను కట్టిపడేయగా, గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. వివిధ వృత్తుల్లో ఉన్న బంజారులు అంతా కలిసి సంతోషంగా వారి సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేసుకుని సంతోషంగా గడిపారు. సభాధ్యక్షుడు ఎం. రామచంద్రు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా జెండర్ కో ఆర్డినేటర్ గుండ్ల విజయ కుమారి, జిల్లా సైన్స్ ఆఫీసర్ అప్పారావు, మండల రెవెన్యూ అధికారి సైదులు, మండల విద్యాశాఖ అధికారిణి జి.అనితాదేవి, గిరిజన ఉపాధ్యాయులు, విద్యార్థులు వివిధ సంఘాల నేతలు తదితరులున్నారు.

గుడుంబా కేసులో ఐదుగురికి రిమాండ్

ఏఈ ఎస్ ప్రవీణ్

నవతెలంగాణ-తొర్రూరు

అక్రమంగా గుడుంబా విక్రయిస్తున్న ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ ఏఈఎస్, తొర్రూరు ఇంచార్జ్ రాజేశుని ప్రవీణ్ గురువారం తెలిపారు. సారా విక్రయిస్తూ పట్టుబడిన కేసులో పట్టుబడి బైండోవర్ ఉల్లంఘించిన వ్యవహారంలో తొర్రూరుకు చెందిన ఆది వెంకటమ్మ, నెల్లికుదురు మండలం మదనతుర్తికి చెందిన ఎండి ఇమామ్ బీ, శ్రీరామ్ ఉమ, రాజుల కొత్తపల్లి గ్రామానికి చెందిన పెరుమాండ్ల చంద్రకళ, పెరుమాండ్ల సుజాతలను నర్సంపేట జైలుకు తరలించామని తెలిపారు. ఎక్సైజ్ ఎస్సై రవళిరెడ్డి ఆధ్వర్యంలో నెల్లికుదురు తహసిల్దార్ ఎదుట నిందితులను ప్రవేశపెట్టి తహసిల్దార్ ఆదేశానుసారం రిమాండ్‌కు తరలించామన్నారు.



ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-నెల్లికుదురు

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంను గురువారం నెల్లికుదురు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ జెల్ల సోమయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం హైదరాబాదులోని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంకు బోకే ఇచ్చి శాలతో సత్కరించినట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవి ప్రీతంకు రావడంతో ఎస్సీలలో ఉత్సాహం ఉందని పదవిని కట్టబెట్టిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. పిఎసిఎస్ నెల్లికుదురు నుండి నిధులు తీసుకొచ్చి బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామాన్ని అభివద్ధి పరుస్తున్నామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అధిక నిధులు మా ప్రాంతానికి కేటాయించి మా అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శుక్రవారం | ఫిబ్రవరి 07, 2025 | www.navatelangana.com

సరైన ప్రణాళికతోనే మంచి భవిష్యత్తు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



విద్యార్థులు తమ భవిష్యత్తు ఎలా ఉండాలని కోరుకుంటున్నారో దానికో సం ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని ప్రణాళికబద్ధంగా భవిష్యత్తును రూపుదిద్దుకోవడమే కెరీర్ అని బీసీ స్టడీ సర్కిల్ మాజీ డైరెక్టర్ భూపాలపల్లి డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎర్ర విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా బాలల సంరక్షణ విభాగము వరంగల్ సౌజన్యంతో ఖానాపూర్ -వజినేపల్లి లోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ప్రిన్సిపాల్ జయశ్రీ అధ్యక్షతన బాలల హక్కులపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఎర్ర విజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో అందరితోపాటు భాగస్వామ్యపు హక్కు శారీరకంగా మానసికంగా అన్ని విధాల అభివద్ధి చెందే హక్కులు బాలలకు ఉన్నాయని, హక్కులకు భంగం జరుగితే తక్షణ సహాయం కోసం1098 టోల్ ఫ్రీ నెంబర్ లో సంప్రదించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ బానోతు మహేందర్, ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

అసమానతలను సరిచేయడమే వర్గీకరణ ఉద్దేశ్యం



నవతెలంగాణ-హసన్‌పర్తి

అసమానతలను సరిచేయడమే ఎస్సీల వర్గీకరణ ఉద్దేశ్యమని హసన్ పర్తి మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రామంచ దయాకర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేసి,చట్టభద్దత కల్పించడం పట్ల గురువారం కాంగ్రెస్ పార్టీ హసన్ పర్తి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రామంచ దయాకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రామంచ దయాకర్,కాంగ్రెస్ నాయకులు ఎర్ర ప్రకాష్, రేణుకుంట్ల అశోక్,రామంచ ప్రభాకర్,జన్ను రవి,మేకల రమేష్, కనపర్తి కిరణ్, వీసం సురేందర్ రెడ్డి,బల్సుకూరి శ్రీనివాస్,బిగుళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌వైకే ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఈ నెల 8,9తేదీలలో హసన్ పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ హై స్కూల్ లో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర వరంగల్ జిల్లా అధికారి చింతల అన్వేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 9963945620 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

విజ్ఞానవిహార యాత్రకు తరలివెళ్లిన విద్యార్థులు

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు పీఎం శ్రీ పథకం క్రింద గురువారం రామప్ప, లన్నవరం పర్యాటక ప్రాంతా లకు విజ్ఞాన విహార యాత్రకు తరలివెళ్లారు. ఈ సందన్భంగ ఉపాధ్యాయులు విద్యార్థుల కు రామప్ప శిల్పాల చారిత్రాత్మక కట్టడాల గురించి వివరిస్తు చారిత్రాత్మక విజ్ఞానంపై అవగాహన కల్పించారు అనంతరం ప్రిన్సిపాల్ రజని మాట్లాడుతు విజ్ఞానవిహార యాత్ర ద్వార విద్యార్థులు మానసిక ఉల్లాసంతో పాటు మనోవిజ్ఞానం పొందడం జరుగుతుందని తెలిపారు కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు అన్ని విధాలుగా చేయూతనివ్వడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన తోట చిన్న ప్రమీల ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి గురువారం చిన్న ప్రమీల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి విగ్రహావిష్కరణ కోసం పూజలు

నవతెలంగాణ-భీమదేవరపల్లి

మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో మత్స్య పారి శ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి విగ్రహావిష్కరణ కోసం ప్రత్యేక పూజలు గురువారం చేశారు పెద్ద ఎత్తున భక్తులు హెూమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

వరుస సమీక్షలు.....పురోగతిలో శూన్యం





- పర్యాటకశాఖ మంత్రి సమీక్ష జరిపినా కానిరాని మార్పు
- నత్త నడకన బమ్మెర పోతన ప్రాంత అభివృద్ధి పనుల
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పాలకుర్తి మండలంలోని బమ్మెర పోతనామాత్యునికి చారిత్రాత్మక గుర్తింపు ఉంది. 1957 లోనే నెల్లుట్ల నరసింహారావు కుమారులు దాదాపు నాలుగు ఎకరాల స్థలము పోతన స్మారక మందిరము కొరకు విరాళం ఇచ్చారు. అప్పటి వరంగల్ జిల్లా కలెక్టర్ బాపురెడ్డి అట్టి స్థలం చుట్టూ ప్రహరీ కూడా నిర్మించినట్లు స్థానికులు చెబుతున్నారు. బమ్మెర లో ఇప్పటికీ మల్లన్న మల్లు (పొలం)అని , పోతన బావి అని గుర్తులు ఉన్నాయని గ్రామ ప్రజలు అంటున్నారు. మల్లన్న పోతన కొడుకు. 1984లో బమ్మెర గ్రామ సర్పంచి అయిన ధార సోమయ్య అప్పటి ఎమ్మెల్యే నెమురు గొమ్ముల యతి రాజారావు సహకారంతో పోతన స్మారక మందిరం, గ్రంథాలయము నిర్మించినట్లు అక్కడి ఆనవాళ్ళ ద్వారా తెలుస్తుంది. 2016లో బొమ్మెర గ్రామంలోని మేధావులు, పెద్దలు సాహిత్యవేత్తలు, కళాకారులు, మేధావులతో అనేక సభలు, సమావేశాలు నిర్వహించారు. ఒక సభకు పాశం యాదగిరి, సీనియర్ జర్నలిస్టు, రాపోలు సత్యనారాయణపాలకుర్తి సోమనాథ కళా పీఠం గౌరవాధ్యక్షులు సభకు హాజరు అయినారు. బమ్మెర లో నిర్వహించిన 'కళా సహితి' సభకు స్పందించి జనగామ జిల్లా కలెక్టర్ బమ్మెరపోతన జన్మస్థలంను, స్మారక మందిరాన్ని సందర్శించారు. కలెక్టర్ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 ఏప్రిల్ లో పాలకుర్తి బమ్మెర పర్యాటక ప్రాంతాలను సందర్శించారు. బొమ్మెరను పర్యాటక ప్రాంతంగా అభివద్ధి చేయుట గాను ఏడుకోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారు. నాటి నుండి నేటి వరకు కూడా నిర్మాణ పనులు నత్తనడకగా సాగుతున్నాయి. బిఆర్ ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ప్రగతిలో పురో గతి లేదని ప్రజలు అంటున్నారు. గత సంవత్సర కాలములో స్థానిక ఎమ్మెల్యే మామిండ్ల యశస్విని రెడ్డి రెండు మూడు సందర్భాలు పనుల పురోగతిపై సమీక్ష చేసినను ముందడుగు పడటం లేదని స్థానికులు అంటున్నారు. ఇటీవల పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కష్ణారావు వచ్చి బమ్మెర పర్యాటక ప్రాంతం పై సమీక్ష నిర్వహించినను పను లలో పురోగతి లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు శ్రద్ధ వహించి మిగిలిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని గ్రామ ప్రజలతోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఆకాంక్షను వెలుబుచ్చుతున్నారు.

సాహితీ సభల స్ఫూర్తితోనే : సోమ అశోక్ బాబు, సామజిక వేత్త, బమ్మెర

ప్రపంచములో బమ్మెర పోతన గా బమ్మెర గ్రామము గొప్ప పర్యాటక కేంద్రంగా వెలసిల్లాలని చొక్కా రామయ్య విద్యావేత్త, రాపోలు సత్యనారాయణ, పాశం యాదగిరి సీనియర్ జర్నలిస్టు, ప్రజలు ,గ్రామ పెద్దలు ,కళాకారులతో అనేక సభలు సమావేశాలు నిర్వహించడం ద్వారానే బొమ్మెర చరిత్రకు ప్రేరణా వచ్చినది. తద్వారా కలెక్టర్ దేవసేన స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం దష్టికి వెళ్లినది. మేము ఆశించిన ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వము తగు ఏర్పాట్లు చేసి పర్యాటక ప్రాంతానికి సంబంధించిన పనులను వెంటనే పూర్తి చేయాలి.

పనులలో పురోగతి సాధించాలి : దేవసాని నరేష్, చేనేత ఐక్యవేదిక జిల్లా ప్రచార కార్యదర్శి, బమ్మెర



గత ప్రభుత్వం హయాములో మొదలుపెట్టిన పనులు కొంత పురోగతి సాధించి ఆగిపోగా, కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆయినను శ్రద్ధ చూపడం లేదు. పర్యాటక రంగానికి కావలసిన నిధులు కేటాయించి అధికారులు వెంటనే సంబంధిత అభివద్ధి పనులు పూర్తి చేయాలి.

బొమర ఊరు చూడడానికి చాలామంది వస్తున్నారు : దొంతర పోయిన సోమయ్య, బమ్మెర



బొమ్మెర గ్రామానికి పోతన పర్యాటక కేంద్రం చూడడానికి చాలా దూరం నుంచి ఎక్కువ సంఖ్యలో జనం వస్తున్నారు. పోతన బావి ఇప్పటి వుంది. స్థానికుడైన పోతన ఈ భావి ద్వారానే వ్యవసాయం చేసినట్లు చెబుతున్నారు. పోతన ఈ ఊరిలోని పుట్టిన మహానీయుడు.దేశంలో ఏ మూలకు పోయినా పోతన బమ్మెర అంటే అందరికీ వెంటనే తెలిసి పోతుంది. ఇంకా ఎక్కువ సంఖ్యలో జనం చూడడానికి వచ్చే విధంగా పర్యాటక ప్రాంతం గా అభివద్ధి చేయాలి.

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం

నవతెలంగాణ-నయీంనగర్



శ్రీ విఘ్నేశ్వర తెలంగాణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక గురువారం హనుమకొండ నయీంనగర్ లో సంఘ సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా గాజవెల్లి యాదగిరి,అధ్యక్షులుగా యాదగిరి గురుమూర్తి,ఉపాధ్యక్షులుగా మురహరి తిరుపతి (ట్రిమ్స్)లను,పధాన కార్యదర్శి శ్రీరాముల రాజు,సహాయ కార్యదర్శులుగా నడిగోటి ప్రభాకర్,చెన్న రవిందర్,ప్రచార కార్యదర్శులుగా పుట్ట పాక రాజేందర్,కొత్తపల్లి సునిల్ కార్యవర్గ సభ్యులు గజవెల్లి, ఉపేందర్,రాచకొండ, శ్రీనివాస్,ఉద్దెమారి, గణపతి, ఎనగందుల నూతన్, నడిపోటి శ్రీకాంత్, జంపాల ప్రవీణ్, ఉద్దెమారి శంకర్, తంగెల్ల, ప్రవీణ్ కుమార్ లను నియమించారు.